www.suryaa.news

# ప్రభాత సూర్య

www.suryaa.news

తెలుగు జాతీయ దిన పత్రిక

వెల రూ.5/ - పేజీలు : 8 గురువారం 19 జూన్ 2025 సంపుటి: 01, సంచిక : 43

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD




# బనకచర్ల.. కేసీఆర్ పాపమే!



- 'ఈ ప్రాజెక్టును అడ్డుకునేందుకు ఎవరినైనా కలుస్తాం. ఎవరితోనైనా కొట్లాడతాం
- 2016 నాటి ఎపెక్స్ కౌన్సిల్‌లో ఆయన వ్యాఖ్యలతోనే బీజం
- జగన్‌తో భేటీలోనూ నీటి తరలింపును ప్రోత్సహించారు
- ఏపీ ప్రయత్నాలపై మేం తక్షణం అప్రమత్తమయ్యాం
- రాష్ట్ర ప్రయోజనాల కోసం న్యాయ, రాజకీయ పోరాటం
- అలా చేస్తే ఏపీలో ఎన్ని ప్రాజెక్టులైనా కట్టుకోవచ్చు
- అఖిలపక్ష భేటీ అనంతరం సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలు

**సూర్య న్యూస్ హైదరాబాద్**

చంద్రబాబుకు సూచన చేస్తున్నా. మీరు పక్క రాష్ట్ర సీఎం.. కేంద్రంలో మీకు పలుకుబడి ఉండొచ్చు.. మీరేం చెబితే మోదీ అది వినొచ్చు.. అంతమాత్రాన.. బనకచర్లకు అన్ని అనుమతులు వస్తాయని అనుకోవడం భ్రమ. అలాంటి అవకాశం లేదు. తెలంగాణ ప్రయోజనాల్ని కాపాడుకునేందుకు అవసరమైన ప్రణాళిక, వ్యూహరచన మా వద్ద స్పష్టంగా ఉంది. "ఏపీ చేపట్టిన గోదావరి–బనకచర్ల ప్రాజెక్టుకు కేసీఆర్ హయాంలోనే బీజం పడింది. ఆనాడు పలుమార్లు ఆయన చేసిన వ్యాఖ్యలే ఇందుకు నిదర్శనం. తెలంగాణ ప్రయోజనాల విషయంలో మేం రాజీ పడం" అని సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. బనకచర్ల ప్రాజెక్టు విషయమై బుధవారం - మిగతా 2లో



## నేనేం చేస్తానో ఎవరికీ తెలియదు

- ఇరాన్‌పై ట్రంప్ సంచలన వ్యాఖ్యలు
- ఇరాన్ హద్దులు మీరింది
- ఇప్పటికే స్పందించడంలో ఆలస్యమైంది
- వచ్చే వారం లేదా అంతకంటే ముందే కీలక పరిణామం
- ఇజ్రాయెల్–ఇరాన్ ఘర్షణలో జోక్యంపై ట్రంప్ అస్పష్టత
- లొంగిపోయే ప్రసక్తే లేదన్న ఇరాన్ సుప్రీం లీడర్ ఖమేనీ
- అమెరికా జోక్యం చేసుకుంటే తీవ్ర పరిణామాలు తప్పవు



## టోల్ చెల్లింపులు సులువుగా చౌకగా టోల్ పాస్

- ఒకేసారి రూ.3 వేలు చెల్లిస్తే..
- ఏడాది గడువు లేదా 200 ట్రిప్పులకు అనుమతి
- కొత్తగా ఫాస్టాగ్ ఆధారిత వార్షిక పాస్
- సగటున ఒక్కో టోల్‌ప్లాజాకు రూ.15తో సరి!
- ఆగస్టు 15 నుంచి అందుబాటులోకి
- వాణిజ్యేతర ప్రైవేట్ వాహనాలకే..: గడ్కరీ



## అది ప్రతీ భారతీయుని ఆత్మపై దాడి

- ఉగ్రవాద ముప్పును ఎదుర్కోవడంలో ద్వంద్వ ప్రమాణాలను వర్తింపజేయయడం తగదు
- ఉగ్రవాదంపై ద్వంద్వ ప్రమాణాలకు చోటు ఉండకూడదు
- ఏప్రిల్ 22న జరిగిన ఉగ్రదాడి ప్రతి భారతీయుడి ఆత్మపై జరిగిన దాడి
- 'జీ7'లో ప్రధాని మోదీ

## కేసీఆర్ దత్తత గ్రామంలో అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు

**నేడు మంజూరు పత్రాల పంపిణీ: మంత్రి పొంగులేటి**



**సూర్య హైదరాబాద్**

కేసీఆర్ దత్తత గ్రామమైన వాసాలమర్రిలో అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు కేటాయించామని, వారికి గురువారం మంజూరు పత్రాలు అందజేయనున్నట్లు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. యాదాద్రి జిల్లా వాసాలమర్రిలో ఇళ్ల నిర్మాణం పేరుతో మాజీ - మిగతా 2లో


## డిజిటల్ భద్రతతోనే అభివృద్ధి

- ప్రస్తుత టెక్నాలజీ యుగంలో డిజిటల్ సెక్యూరిటీయే కీలకం
- గూగుల్ ఒక వినూత్న సంస్థ.. మాది ఒక వినూత్న ప్రభుత్వం
- గూగుల్ సేఫ్టీ ఇంజనీరింగ్ సెంటర్ ప్రారంభోత్సవంలో సీఎం రేవంత్



**సూర్య హైదరాబాద్**

ప్రముఖ ఐటీ సేవల సంస్థ గూగుల్ ప్రారంభంతో ప్రపంచమే మారిపోయి మానవ జీవితం డిజిటల్‌మయంగా మారిందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. అయితే, గోప్యత, భద్రతకు డిజిటలైజేషన్ సవాలు విసురుతోందని, డిజిటల్‌గా సురక్షితంగా ఉంటేనే మరింత అభివృద్ధి సాధ్యమని పేర్కొన్నారు. గూగుల్ దివ్యశ్రీ భవన్‌లో కొత్తగా ఏర్పాటైన 'గూగుల్ సేఫ్టీ ఇంజనీరింగ్ సెంటర్'(జీసెక్)ను - మిగతా 2లో



## దేశంలో మళ్లీ కరోనా అలజడి

- నాలుగు కొత్త ఒమిక్రాన్ సబ్ వేరియంట్లు గుర్తింపు!
- దేశంలో మళ్లీ పెరుగుతున్న కరోనా కేసులు
- ఒమిక్రాన్ నాలుగు కొత్త ఉపరకాలే కారణమని వెల్లడి
- ఎల్‌ఎఫ్.7, ఎక్స్‌ఎఫ్‌జీ, జేఎన్.1.16, ఎన్‌బీ.1.8.1 గా గుర్తింపు
- మే నెల నుంచి ఎక్స్‌ఎఫ్‌జీ వేరియంట్ ప్రభావం ఎక్కువ
- ప్రస్తుతం 6483 యాక్టివ్ కేసులు, ఈ ఏడాది 113 మరణాలు

## మావోయిస్టు అగ్రనేత గాజర్ల రవి ఎన్‌కౌంటర్

**ఏపీలోని కింటుకూరు అడవుల్లోఎదురుకాల్పులు..**

**చలపతి భార్య అరుణ, మరో మహిళా మావోయిస్టు కూడా మృతి**

**పార్టీ కేంద్ర కమిటీ సభ్యుడిగా ఉన్న రవి**

**సూర్య హైదరాబాద్ రంపచోడవరం/ పాడేరు**

ఆంధ్రప్రదేశ్‌లోని అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం మండలంలోని కింటుకూరు అటవీ ప్రాంతంలో బుధవారం తెల్లవా రుజామున జరిగిన ఎన్‌కౌంటర్‌లో ఇద్దరు కీలక నేతలు సహా ము గ్గురు మావోయిస్టులు మృతి చెందారు. కింటుకూరు అటవీ ప్రాంతంలో మావోయిస్టులు ఉన్నారనే సమాచారంతో గ్రేహౌండ్స్ బల గాలు కూంబింగ్ ప్రారంభించాయి. ఈ నేపథ్యంలో మావోయి స్టుల కు, గ్రేహౌండ్స్ బలగాలకు మధ్య ఎదురుకాల్పులు చోటు చేసుకు న్నాయి. ఈ ఘటనలో మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ సభ్యుడు, ఏఓబీ స్పెషల్ జోనల్ కమిటీ కార్యదర్శి, 2004 శాంతి చర్చల ప్రతినిధి గాజర్ల రవి అలియాస్ గణేష్, అలియాస్ ఉదయ్, అలి యాస్ బిర్సు, ఏఓబీ స్పెషల్ జోనల్ కమిటీ సభ్యురాలు అరుణ, ఏఓబీ జోనల్ కమిటీ ఏరియా కమిటీ సభ్యురాలు అంజు మరణించారు. వీరిలో రవి తెలంగాణ రాష్ట్రానికి చెందినవారు. ఆయన స్వస్థలం భూపాలపల్లి జిల్లా చిట్యాల మండలం వెలిశాల గ్రామం. అరుణ ఇటీవల ఎన్‌కౌంటర్‌లో మరణించిన కేంద్ర కమిటీ సభ్యుడు చలపతి భార్య. ఈమెది విశాఖ జిల్లా పెందుర్తి మండలం కరకవాని పాలెం. గాజర్ల రవి, అరుణపై పోలీస్ రివార్డులున్నాయి. మావో యిస్టులకు సంబంధించిన పలు కీలక సంఘటనల్లో వీరు పాల్గొన్నట్లు పోలీస్ కేసులు నమోదయ్యాయి. అంజుది ఛత్తీస్‌గఢ్ అని తెలిసింది. కాగా సంఘటన - మిగతా 2లో



## తప్పుదోవ పట్టించేలా సీఎం అబద్ధాల ప్రవాహం

- ఎపెక్స్ కౌన్సిల్ మీటింగ్ ఎజెండా 5లోని అంశాలు కావాలనే దాచారు
- మాజీ మంత్రి హరీశ్‌రావు విమర్శలు



**సూర్య హైదరాబాద్**

ప్రజలను తప్పుదారి పట్టించేందుకు ఉద్దేశపూర్వకంగా ఎపెక్స్ కౌన్సిల్ మీటింగ్ ఎజెండా 5లోని అంశాలు దాచి పెట్టి, ఎజెండా 1 అంశాలను మాత్రమే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రస్తావించారని భారాస సీనియర్ నేత, మాజీ మంత్రి టి.హరీశ్‌రావు విమర్శించారు. ఎంపీల సమావేశంలో, మీడియా సమావేశంలోనూ సీఎం తన అబద్ధాల ప్రవాహాన్ని యథేచ్ఛగా కొనసాగించారని బుధవారం ఒక ప్రకటనలో ధ్వజమెత్తారు. "బోడిగుండుకు - మిగతా 2లో



## ఇండోనేసియాలో బద్దలైన అగ్నిపర్వతం

- 10 కి.మీ. ఎత్తుకు ఎగసిపడిన బూడిద
- వెనక్కి మళ్లిన ఎయిరిండియా విమానం
- విస్ఫోటనం కారణంగా అగ్నిపర్వతం సమీప గ్రామాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలింపు
- 3 అంతర్జాతీయ విమానాల రద్దు

# బనకచర్ల.. కేసీఆర్ పాపమే!

-మొదటిపేజీ తరువాయి

అఖిలపక్ష ఎంపీలతో నిర్వహించిన భేటీ అనంతరం.. సీఎం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. "ఈ ప్రాజెక్టును అడ్డుకునేందుకు ఎవరినైనా కలుస్తాం. ఎవరితోనైనా కొట్లాడతాం. సామదాన భేద దండోపాయాల్లో మొదటి అంకంలో ఉన్నాం. గురువారం కేంద్ర జలశక్తి మంత్రితో సమావేశమవుతాం. అవసరమైతే ప్రధానినీ కలుస్తాం. అయినా ఫలితం లేకపోతే న్యాయస్థానాల్ని ఆశ్రయిస్తాం. అక్కడా కాకపోతే రాజకీయ పోరాటం చేస్తాం. " అని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. "నదీ జలాల విషయంలో కేసీఆర్ చేసిన పాపంలో భాగంగానే బనకచర్ల ప్రాజెక్టు సమస్య కూడా వచ్చింది" అంటూ నిప్పులు చెరిగారు. "గోదావరి బేసిన్‌లో తెలంగాణ ప్రాజెక్టులకు ఆంధ్రప్రదేశ్ అడ్డు పడుతోంది. గోదావరిలో 1,000, కృష్ణా నదిలో 500 మొత్తం 1,500 టీఎంసీల నీటిని తెలంగాణ వాడుకునేందుకు ఏపీ సీఎం చంద్రబాబు నిరభ్యంతర పత్రం (ఎన్‌వోసీ) ఇస్తే.. ఆ రాష్ట్రం కట్టుకునే ప్రాజెక్టులకు అడ్డు చెప్పబోం' అని రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు.

**కేసీఆర్ చేసిన ద్రోహాలతోనే..**

"భారాస నేతలు అధికారంలో ఉన్నప్పుడు ఒకలా, ప్రతిపక్షంలో మరోలా మాట్లాడుతూ ప్రజల్ని తప్పుదోవ పట్టిస్తున్నారు. 21.09.2016న కేంద్ర ప్రభుత్వం నిర్వహించిన ఎపెక్స్ కౌన్సిల్ సమావేశంలో కేంద్ర జలవనరుల శాఖ మంత్రి ఉమాభారతితో పాటు.. తెలుగు రాష్ట్రాల సీఎంలు కేసీఆర్, చంద్రబాబు.. మంత్రులుగా దేవినేని ఉమా, హరీశ్‌రావు పాల్గొన్నారు. గోదావరి, కృష్ణా నదీ జలాల వినియోగంపై సుదీర్ఘ చర్చలు జరిగాయి. ఎనిమిది పేజీల మీటింగ్ మినిట్లు (కాగితాల్ని చూపిస్తూ) ఉన్నాయి. ఆ సందర్భంలో కేసీఆర్.. "గోదావరి నుంచి మూడు వేల టీఎంసీల నీళ్లు సముద్రంలో కలుస్తున్నాయి. కృష్ణా బేసిన్ ప్రాజెక్టులకు వెయ్యి టీఎంసీల నీళ్లు అవసరం. గోదావరి నుంచి కృష్ణాకు నీళ్లు తరలించి ఉపయోగించవచ్చు" అని సూచించారు. అలా కేసీఆర్ వైఖరితో తెలంగాణకు జరగబోయే నష్టానికి పునాదిరాయి ఆనాడే పడింది. గోదావరి నుంచి రాయలసీమకు నీళ్లు ఇవ్వవచ్చని అన్నారు. ఈ మీటింగ్ మినిట్స్ హరీశ్‌రావుకు పంపిస్తా. కేసీఆర్, ఏపీ నాటి సీఎం జగన్ మధ్య ప్రగతిభవన్‌లో నాలుగు సమావేశాలు జరిగాయి. వారిద్దరూ కూర్చుని గోదావరి జలాల్ని రాయలసీమకు తరలించాలని నిర్ణయించారు. సీమకు గోదావరి జలాల తరలింపులో సహకరిస్తానని కేసీఆర్ ఆనాడే జగన్‌కు హామీ ఇచ్చారు. ఆనాడు కేసీఆర్, జగన్‌ల మధ్య కుదిరిన ఒప్పందం ప్రకారమే చంద్రబాబు ఇప్పుడు ముందుకు వెళుతున్నారు. ఇవాళ బనకచర్ల ప్రాజెక్టు నిర్మాణాన్ని ప్రారంభిస్తామని చంద్రబాబు అనగానే.. భారాస వ్యతిరేకిస్తోంది. గోదావరి-బనకచర్లను కాంగ్రెస్ పార్టీ మొదటి నుంచీ వ్యతిరేకిస్తోంది. నేను భారాసను, కేసీఆర్‌ను అడుగుతున్నా.. 2016లో, వివిధ సందర్భాల్లో, శాసనసభలో.. గోదావరి జలాల్ని రాయలసీమకు.. అదే విధంగా పెన్నా బేసిన్‌కు తరలించడాన్ని మీరు ఆమోదించారు. ప్రాజెక్టుల నిర్మాణం ప్రారంభించడానికి అవకాశం కల్పించారు. ఈ రోజు బనకచర్లను ప్రారంభిస్తామని ఏపీ సీఎం చంద్రబాబు అన్న మరుక్షణం.. నేను, మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి దిల్లీ వెళ్లి జలశక్తి మంత్రిని కలిసి ఫిర్యాదు చేశాం. ఇతర కేంద్ర మంత్రులకూ ఫిర్యాదు చేశాం. గోదావరి రివర్ మేనేజ్‌మెంట్ బోర్డు దృష్టికీ తీసుకెళ్లాం. ఏపీ ప్రభుత్వం, ఏపీ సీఎం.. బనకచర్ల ద్వారా 200 టీఎంసీల గోదావరి జలాల్ని తరలించేందుకు ప్రణాళిక రూపొందించారని చెప్పాం. పరోక్షంగా మరో 100.. మొత్తం 300 టీఎంసీల తరలింపునకు సివిల్ పనులు చేస్తున్నారు. కాలువలు, సొరంగాలు, రిజర్వాయర్లు.. 300 టీఎంసీల కోసం నిర్మించేలా ప్రణాళిక వేశారు. ఆనాడు కేసీఆర్ 400 టీఎంసీల తరలింపునకు ప్రతిపాదన ఇచ్చారు. రాయలసీమ, పెన్నా బేసిన్లకు తరలించవచ్చని కేసీఆర్ సూచించారు.

**కేసీఆర్, హరీశ్‌లను శిక్షించాలి**

బనకచర్లపై రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో స్పందిస్తుంటే హరీశ్ మాత్రం నాపై, ఉత్తమ్‌పై బురద చల్లుతున్నారు. ఈ పాపానికి పునాది వేసింది కేసీఆరే. 2016లో జరిగిన సమావేశంలో హరీశ్‌రావు ఉన్నారు. నదీ జలాల్లో తెలంగాణకు జరిగిన నష్టంపై కేసీఆర్‌ని, హరీశ్‌రావునే శిక్షించాలి. కాంట్రాక్టర్లు ఇచ్చే కమీషన్ల కోసం భారాస తెలంగాణకు అన్యాయం చేసింది. ఒక కాంట్రాక్టర్ పెట్టిన సమావేశంలో కూర్చుని.. కమీషన్లకు కక్కుర్తి పడి.. గోదావరి వరదజలాల్లో 400 టీఎంసీల నీళ్లను రాయలసీమకు తీసుకెళ్లవచ్చని అన్నారు. ఇప్పుడు మీ చేతిలో అధికారం లేదని.. ఆ బురదను మాకు అంటిస్తారా? నీళ్లు, నిధులు, నియామకాల నినాదంతో పార్టీని పెట్టి అధికారంలోకి వచ్చిన మీరు.. కృష్ణా బేసిన్‌లో (ఉమ్మడి ఏపీలో) చేపట్టిన ఒక్క ప్రాజెక్టునైనా పూర్తి చేశారా కేసీఆర్? ఆనాడు తుమ్మిడిహెట్టి దగ్గర ప్రాజెక్టు కట్టి ఉంటే.. లిఫ్టు లేకుండానే గ్రావిటీ ద్వారానే ప్రాజెక్టులన్నీ పూర్తయ్యి.. ఉత్తర తెలంగాణ సస్యశ్యామలం అయ్యేది. కానీ కాసుల కక్కుర్తితో తుమ్మిడిహెట్టి దగ్గర కట్టకుండా వదిలేశారు. కాళేశ్వరం వల్ల రూ.లక్ష కోట్ల ధనం ఆవిరైపోయింది. కేసీఆర్ ధనదాహం.. దోపిడీ వల్ల మేడిగడ్డ కుప్పకూలింది. ఒక్క పిల్లర్ కూలిపోతే ఏమైంది ప్రాజెక్టు ఉంది కదా? అంటున్నారు హరీశ్‌రావు. మేడిగడ్డ గుండెకాయ లాంటిది. ఆ గుండెనే లేకపోతే మిగతా శరీరం ఎందుకు? అఖిలపక్ష సమావేశం పెడితే భారాస ముఖ్య నాయకులు రాలేదు. రాయలసీమ ఎత్తిపోతల జీఓ కేసీఆర్ ఇంట్లో తయారైంది. చంద్రబాబు ముచ్చుమర్రి కడుతుంటే కేసీఆర్ మాట్లాడలేదు.

**మేం ప్రాజెక్టులు కట్టకుండా మిగులు జలాలెక్కడ?**

చంద్రబాబుకు సూచనలు చేస్తున్నా.. గోదావరిలో మూడు వేల టీఎంసీల మిగులు జలాలు ఉన్నాయని మీరు నమ్మితే.. గోదావరి బేసిన్‌లో తెలంగాణకు 968 టీఎంసీల నీటి కేటాయింపులున్నాయి. ఆ నీటికి బ్లాంకెట్‌గా ఎన్‌ఓసీ మీరు ఇవ్వండి. తెలంగాణలో 968 టీఎంసీలకు ప్రాజెక్టులు కట్టుకున్నాక.. కిందికి వెళితే అవి వరదజలాలు అవుతాయి. కేసీఆర్ తెలంగాణకు చేసిన ద్రోహం వల్ల మిగులు జలాలు ఏపీకి వరదగా వెళుతున్నాయి. మేడిగడ్డ కూలింది.. అన్నారం అక్కరకు రాలేదు.. అవి సక్రమంగా ఉండి ఉంటే.. నీళ్లు మేం ఎత్తిపోసుకుంటే.. మిగులు జలాలు ఏపీకి వచ్చేవో, రావో తెలిసేది. కృష్ణా బేసిన్ మొత్తాన్ని ఏపీ కొల్లగొట్టింది. ఇప్పుడు గోదావరి బేసిన్‌కు వచ్చింది. చివరగా చంద్రబాబుకు నేను చెప్పేది ఒక్కటే.. మనం దూరం పెంచుకోవడం ద్వారా సమస్య పరిష్కారం కాదు.. మా తెలంగాణ ప్రాజెక్టులకు గోదావరి బేసిన్‌పై 968 టీఎంసీలు.. కృష్ణా బేసిన్‌లో పరీవాహక ప్రాంతం ప్రకారం... 555 టీఎంసీల నీళ్లు వస్తాయి.. మేం కొన్ని ప్రాజెక్టులు కట్టుకుంటాం. ఈ రెండింటికీ మీరు స్పష్టం గా అనుమతి ఇవ్వండి. ఆ తర్వాత సముద్రంలోకి వెళ్లే నీటిని మీరు ఎంత తీసుకెళ్లినా మాకు అభ్యంతరం లేదు.

**కిషన్‌రెడ్డిని నమ్మే పరిస్థితి లేదు**

కీలకమైన అఖిలపక్ష సమావేశానికి రాకుండా పని ఉందంటూ దిల్లీ వెళ్లిన కిషన్‌రెడ్డిని నమ్మే పరిస్థితి లేదు. గురువారం జలశక్తిమంత్రిని మేం కలవబోతున్నాం. ఆయన ఒక రోజు ముందే జలశక్తిమంత్రిని ఎందుకు కలిశారు? అన్నిరకాలుగా తెలంగాణకు ద్రోహం చేస్తున్నారు. నీళ్ల సెంటిమెంట్‌తో భారాసను బతికించాలని ఆయన ప్రయత్నిస్తున్నారు.

**30 కల్లా నివేదిక ఇస్తాం..**

కాళేశ్వరం ప్రాజెక్టుపై మంత్రి మండలి సమావేశాల మినిట్స్ ఇవ్వాలని జస్టిస్ ఘోష్ కమిషన్ కోరింది. గత ప్రభుత్వంలో 96 సార్లు మంత్రి మండలి సమావేశాలు జరిగినా ప్రాజెక్టు అంచనాలు పెంచడానికి చేసిన తీర్మానాలు మినహా నిర్మాణానికి సంబంధించి మినిట్స్ లేవు. ఎటువంటి ఆమోదం లేకుండానే ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టును కాళేశ్వరంగా మార్చి నిర్మించారు. ఈ వివరాలు తెలిపితే సీఎం కాళేశ్వరం కమిషన్‌ను ప్రభావితం చేస్తున్నారంటూ న్యాయ వివాదాలకు దిగుతారు. ఈ నెల 30వ తేదీలోపు నీటిపారుదల శాఖ కమిషన్ కోరిన అంశాలన్నింటినీ అందజేస్తుంది" అని ముఖ్యమంత్రి వివరించారు.

**రాజకీయాలకు అతీతంగా కొట్లాడుదాం**

"రోజుకు 2 టీఎంసీల చొప్పున.. 400 టీఎంసీల నీటిని రాయలసీమకు తరలించాలని కేసీఆర్, జగన్‌మోహన్‌రెడ్డి నిర్ణయించారు. ఆనాటి సమావేశ మినిట్స్‌లో ఇవన్నీ ఉన్నాయి. గోదావరి-బనకచర్ల ప్రాజెక్టు అకస్మాత్తుగా మొదలైంది కాదు. 2016లోనే దీనికి బీజం పడింది. 2019లో ఒక దశకు వచ్చింది. 2025కు వచ్చేసరికి వేగవంతమైంది" అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. గోదావరి-బనకచర్లపై జరిగిన అఖిలపక్ష భేటీలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మాట్లాడారు. "అన్ని పార్టీలకు సిద్ధాంతాల పరంగా విభేదాలుండొచ్చు. కానీ రాష్ట్ర ప్రయోజనాల విషయంలో రాజకీయాలకు అతీతంగా.. అందరం కలిసికట్టుగా ముందుకు వెళ్లాల్సిన అవసరం ఉంది. దీనిపై భాజపా ఎంపీ రఘునందన్‌రావు ఒక సందేహం వెలిబుచ్చారు. ప్రాజెక్టులు పూర్తయి.. నికర జలాలు వాడుకున్న తర్వాత.. మిగిలితే వరద జలాలో.. మిగులో జలాలో కానీ.. ఇప్పుడు ప్రాజెక్టులకే అనుమతులు లేవు. మిగులు జలాలనేది ఎలా వచ్చింది? అని అడిగారు. దీనిపై వివరణ ఇవ్వదలుచుకున్నా. తెలంగాణ ఏర్పడిన తరువాత కేంద్రప్రభుత్వం దిల్లీలో 21-9-2016న నిర్వహించిన ఎపెక్స్ కౌన్సిల్ సమావేశంలో.. గోదావరి నది నుంచి మూడు వేల టీఎంసీలు సముద్రంలో కలుస్తున్నాయని ఆనాటి సీఎం కేసీఆర్ ప్రస్తావించారు. అంటే దీన్ని మొట్టమొదట కనిపెట్టింది కేసీఆర్. ఆ తర్వాత ఇది ఏ కారణాలతోనో ముందుకు సాగలేదు. మళ్లీ 2019 ఆగస్టు 13న.. "రాయలసీమను రతనాల సీమగా మారుస్తా" అని ఆనాటి తెలంగాణ సీఎం కేసీఆర్ ప్రకటించారు. ఇప్పుడు ఏపీ ప్రభుత్వం మొదలుపెట్టిన గోదావరి-బనకచర్ల ప్రాజెక్టుకు బీజం అక్కడే పడింది. గత ఎపెక్స్ కౌన్సిల్ మీటింగ్ మినిట్స్‌నే ముందుపెట్టి.. మనకు దీన్ని ఒక గుదిబండగా మార్చేందుకు ఏపీ ప్రయత్నం చేస్తోంది. మూడు రకాలుగా మనం ముందుకెళ్లాలి. 1.టెక్నికల్ 2.లీగల్ 3.పొలిటికల్. రాజకీయ కోణంలో ఇప్పటి వరకూ మేం కేంద్ర మంత్రుల వద్ద అన్ని రకాలుగా ప్రయత్నాలు చేశాం. అయినా మనకు సహకారం అందడంలేదు. వచ్చే పార్లమెంట్ సమావేశాల్లోనూ దీన్ని ప్రస్తావిస్తాం. ప్రధానమంత్రి సహా అందరినీ కలిసి తెలంగాణ సమస్యను, హక్కులను, నీటి చట్టాలను వివరిస్తాం. అయినా ఫలితాలు పొందలేకపోతే.. న్యాయపరమైన పోరాటం చేద్దాం" అని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.

**కేసీఆర్ వీడియో క్లిప్పింగుల ప్రదర్శన**

సచివాలయంలో బుధవారం జరిగిన మీడియా సమావేశంలో.. గతంలో కేసీఆర్ ముఖ్యమంత్రి హోదాలో చేసిన వ్యాఖ్యల వీడియోలను ప్రదర్శించారు. అందులో కేసీఆర్ వ్యాఖ్యలు ఇలా ఉన్నాయి.. ప్రజలందరూ బాగుండాలని కోరుకుంటాం. రాయలసీమకు నీళ్లు రావాలని నేను చెప్పిన మాట వాస్తవం. ఈ రోజు కూడా చెబుతున్నా. కృష్ణా నదిలో నీళ్లు లేవు.. గోదావరిలో ఉన్నాయి.. మేం గోదావరి నుంచి తెచ్చుకుంటున్నాం. మీరు (ఏపీ) కూడా అక్కడి నుంచి తెచ్చుకోండి. మీకు మేం సహకరిస్తామని చెప్పా. బేసిన్‌లు.. భేషజాలు అంటూ అడ్డు పెట్టం. మీకు సహకరిస్తాం. రాయలసీమ కరవు ప్రాంతం. వాళ్లకు తప్పకుండా నీళ్లు రావాలి. అది న్యాయం. మీరు తెచ్చుకోండి.

వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఏపీకి ముఖ్యమంత్రి అయిన తర్వాత.. సుహృద్భావ వాతావరణంలో మాతో ఈ రోజు సమావేశానికి వచ్చారు. చర్చలు జరిగాయి. నేను చెప్పాను.. పాత బేసిన్లు లేవు.. భేషజాలు లేవు.

## కేసీఆర్ దత్తత గ్రామంలో అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు

-మొదటిపేజీ తరువాయి

ముఖ్యమంత్రి కేసీఆర్ చేతిలో మోసపోయిన ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా నిలుస్తుందని ఆయన బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. "వాసాలమర్రిని దత్తత తీసుకుంటున్నట్లు 2020 నవంబరు 1న ముఖ్యమంత్రి హోదాలో కేసీఆర్ ప్రకటించారు. 2021 జూన్ 22న గ్రామసభ నిర్వహించి స్థానికులతో సహపంక్తి భోజనం చేసి... బంగారు వాసాలమర్రిగా అభివృద్ధి చేస్తానని, ప్రతి కుటుంబానికి రెండు పడకగదుల ఇళ్లు కట్టించి ఇస్తానని హామీ ఇచ్చారు. ఆరోజు నుంచి ముఖ్యమంత్రి పదవి నుంచి దిగిపోయే దాకా ఆయన గ్రామం వైపు కన్నెత్తి చూడలేదు. తన ఫాంహౌస్‌కు వెళ్లడానికి రోడ్డు విస్తరణ కోసం ఇరువైపులా ఉన్న ఇళ్లను కూల్చివేసి ప్రజలకు నిలువనీడ లేకుండా చేశారు. బాధితులు ఇళ్లు కోల్పోయి తాత్కాలికంగా గుడిసెలు, టెంట్లు వేసుకొని కాలం వెళ్లదీస్తున్నారు. వారిని ఇందిరమ్మ ప్రభుత్వం అక్కున చేర్చుకుంది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశాల మేరకు గ్రామంలో సర్వే నిర్వహించి... ఇందిరమ్మ ఇళ్లకు అర్హులైన 205 మందిని గుర్తించాం. వారికి ఇంటి మంజూరు పత్రాలను గురువారం స్వయంగా నేనే అందజేస్తాను" అని పొంగులేటి పేర్కొన్నారు.

## మెడికల్ పీజీ విద్యార్థుల స్టైపెండ్‌కు ఎగనామం!

హైదరాబాద్

ప్రైవేటు మెడికల్ కళాశాలల్లో పీజీ కోర్సులు చేసే జూనియర్ డాక్టర్లు, ఎంబీబీఎస్ పూర్తి చేసి డ్యూటీ డాక్టర్లుగా పనిచేసే విద్యార్థులకు నెలనెలా ఇవ్వాల్సిన స్టైపెండ్‌ను యాజమాన్యాలు ఎగ్గొడుతున్నట్లు వారు ఆరోపిస్తున్నారు. కొన్ని కాలేజీలు మొత్తం స్టైపెండ్‌కు ఎగనామం పెడుతుండగా, కొన్ని కాలేజీలు నామమాత్రంగా ఇస్తూ, 70 శాతం వరకు వెనకేసుకుంటున్నట్లు సమాచారం. విద్యార్థులతో బ్యాంకు ఖాతాలు తెరిపించి ఏటీఎం కార్డులు, చెక్కులు ముందే తీసుకుంటున్న యాజ మాన్యాలు..జాతీయ వైద్య మండలి (ఎన్ఎంసీ) నిబంధనల మేరకు స్టైపెండ్ విద్యార్థుల ఖాతాల్లో వేసినట్టే వేసి తిరిగి విత్ డ్రా చేసుకుంటున్నాయని తెలుస్తోంది. ఈ విధంగా ప్రైవేటు కళాశాలల యాజమాన్యాలు నెలనెలా విద్యార్థులకు ఇవ్వకుండా సొమ్ము చేసుకుంటున్న మొత్తం రూ.కోట్లలోనే ఉంటుందని అంచనా. ఇలా గత కొన్నేళ్లుగా ప్రైవే టు యాజమాన్యాల కక్కుర్తి దందా కొనసాగుతోందంటూ పీజీ విద్యార్థులు తాజాగా నిరసనలకు దిగారు. రాష్ట్రవ్యాప్తంగా కళాశాలల వద్ద ఆందోళనలు చేస్తున్నారు. జాతీయ వైద్య మండలి (ఎన్ఎంసీ) మార్గదర్శ కాల ప్రకారం కళాశాలల్లో కనీస సౌకర్యాలు లేకున్నా.. విద్యార్థుల నుంచి కోట్లలో ఫీజులు వసూలు చేస్తున్న యాజమాన్యాలు చివరకు..ఆస్పత్రుల్లో విధులు నిర్వర్తించేవారికి నెలవారీ ఖర్చుల కింద చెల్లించే స్టైపెండ్ విషయంలోనూ కక్కుర్తి పడుతున్నాయని జూనియర్ డాక్టర్లు, వారి తల్లిదండ్రులు వాపోతున్నారు.

**నెలకు సగటున రూ.60 వేల చొప్పున**

రాష్ట్రంలో మొత్తం 35 పీజీ కళాశాలలు ఉండగా, అందులో ప్రభుత్వ ఆధ్వర్యంలో 12, ప్రైవేటు యాజమాన్యాల కింద 23 ఉన్నాయి. 35 కళా శాలల్లో కలిపి 2,750 పీజీ సీట్లు ఉండగా..వీటిలో ప్రభుత్వ కళాశాలల్లో 1,313, ప్రైవేటు కళాశాలల్లో 1,296, మూడు మైనారిటీ కాలేజీల్లో 141 సీట్లు ఉన్నాయి. ఎంబీబీఎస్ పూర్తయిన విద్యార్థులు ఏడాది ఇంటర్న్‌షిప్ కింద హౌస్ సర్జన్లుగా పనిచేయాల్సి ఉంటుంది. ఇందుకోసం ప్రతినెలా రూ.22,527 మొత్తాన్ని ఏడాది పాటు యాజమాన్యాలు చెల్లించాల్సి ఉంటుంది. ఇక పీజీ డాక్టర్లకైతే ఫస్ట్ ఇయర్ రూ.50,686, సెకండ్ ఇయర్ రూ.53,503, థర్డ్ ఇయర్ 56,319 చెల్లించాలి. పీజీ డిప్లొమా చదివే మొదటి సంవత్సరం విద్యార్థులకు రూ.50,686, రెండో సంవత్సరం వారికి రూ.53,503 చెల్లించాలి. సూపర్ స్పెషాలిటీ కోర్సులు చేసే వారికి మూడేళ్ల పాటు వరుసగా రూ.80,500, రూ.84,525, రూ.88,547 ఇవ్వాలి. ఎండీలకు మూడేళ్ల పాటు 50,686, రూ.53,503, రూ.56,319 లెక్కన చెల్లించాలి. సీనియర్ రెసిడెంట్లకు రూ.80,500 చెల్లించాలి. ఇలా ఒక్కో విద్యార్థికి నెలకు సగటున రూ.60 వేల చొప్పున చెల్లించాల్సి ఉంటుందని అంచనా. 2023లో వచ్చిన జీవో నంబర్ 59 ప్రకారం రెండేళ్లకోసారి స్టైపెండ్‌ను 15 శాతం పెంచాల్సి ఉంటుంది. దీని ప్రకారం ఈ ఏడాది నుంచి స్టైపెండ్ పెరగాల్సి ఉంది. అయితే అసలు స్టైపెండ్‌కే దిక్కులేని పరిస్థితుల్లో పెంచే మాటే ఉత్పన్నం కాదని విద్యార్థులు వాపోతున్నారు. పీజీ కోర్సుల్లో విద్యార్థి అడ్మిషన్ తీసుకున్న సమయంలోనే కాలేజీల యాజమాన్యాలు వారి పేరిట కొత్తగా బ్యాంకు ఖాతాలు తెరిపిస్తాయి.

## డిజిటల్ భద్రతతోనే అభివృద్ధి

-మొదటిపేజీ తరువాయి

సీఎం రేవంత్‌రెడ్డి బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. అధునాతన సైబర్ సెక్యూరిటీ, భద్రతా పరిష్కారాల కోసం గూగుల్ సేఫ్టీ ఇంజనీరింగ్ సెంటర్ ఉపయోగపడుతుందని సీఎం అన్నారు. జీసెక్ నైపుణ్యాభివృద్ధితో పాటు ఉపాధి కల్పనకు దోహదం చేస్తుందని, దేశ సైబర్ భద్రత ప్రమాణాలను పెంచుతుందని చెప్పారు. 'చెడు చేయొద్దనే గూగుల్ సంస్థ విధానాన్ని నేను ఇష్టపడతాను. గూగుల్ తరహాలోనే మా ప్రభుత్వం కూడా మంచి పనులు మాత్రమే చేస్తుంది. ప్రపంచవ్యాప్తంగా పెట్టుబడులకు అనువైన ప్రాంతం తెలంగాణ రాష్ట్రం. 2035 నాటికి తెలంగాణ ఆర్థిక వ్యవస్థను ఒక ట్రిలియన్ డాలర్లకు, 2047 నాటికి మూడు ట్రిలియన్ డాలర్లకు చేర్చేదిశగా మా ప్రయత్నాలు కొనసాగుతున్నాయి. మహిళలు, రైతులు, యువత కోసం ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలకు గూగుల్ మద్దతును కోరుతున్నా. తెలంగాణతో గూగుల్ సంస్థకు సుదీర్ఘ అనుబంధం ఉంది. విద్య, భద్రత, మ్యాప్‌లు, ట్రాఫిక్, స్టార్టప్‌లు, ఆరోగ్యం.. ఇలా అనేక రంగాలలో గూగుల్‌తో కలిసి పనిచేస్తున్నాం. గూగుల్ ఒక వినూత్న సంస్థ, మాది ఒక వినూత్న ప్రభుత్వం'అని సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు.

**ఏఐ యుగంలో సైబర్ సెక్యూరిటీ సవాలు: శ్రీధర్‌బాబు**

టెక్నాలజీ కొత్త పుంతలు తొక్కేకొద్దీ అనేక సవాళ్లు ఎదురవుతున్నాయని ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు అన్నారు. ఒక్క క్షణం అప్రమత్తంగా లేకపోయినా సైబర్ మోసాల బారిన పడే ప్రమాదం ఉందని తెలిపారు. ఈ నేపథ్యంలో గూగుల్ సంస్థ హైదరాబాద్‌లో ఆసియా పసిఫిక్ ప్రాంతంలోనే మొదటి జీసెక్‌ను ఏర్పాటు చేయడం ఆహ్వానించదగిన పరిణామమని అన్నారు. 'సేఫ్ డిజిటల్ తెలంగాణ 2.0'లక్ష్యానికి అనుగుణంగా పాఠశాల స్థాయి నుంచే సురక్షిత ఇంటర్నెట్ వినియోగంపై అవగాహన కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. సమావేశంలో ఎంపీ మల్లు రవి, గూగుల్ వైస్ ప్రెసిడెంట్లు అరిజీత్ సర్కార్, హీతర్ అడ్కిన్స్, విల్సన్ వైట్, గూగుల్ ఇండియా కంట్రీ మేనేజర్ ప్రీతి లబానా, రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేశ్ రంజన్ తదితరులు పాల్గొన్నారు.

**భారత్‌లో తొలి సేఫ్టీ ఇంజనీరింగ్ సెంటర్**

గూగుల్ సంస్థ ప్రపంచ వ్యాప్తంగా ఏర్పాటు చేసిన సేఫ్టీ ఇంజనీరింగ్ సెంటర్లలో హైదరాబాద్‌లో ఏర్పాటు చేసినది నాలుగోది. ఆసియా పసిఫిక్ రీజియన్‌లో ఇదే మొట్టమొదటిది కావడం గమనార్హం. గత ఏడాది ఆగస్టులో సీఎం రేవంత్ అమెరికా పర్యటనలో భాగంగా గూగుల్ హెడ్ ఆఫీసును సందర్శించిన సమయంలో హైదరాబాద్‌లో జీసెక్ ఏర్పాటు కోసం చొరవ చూపారు. గత ఏడాది అక్టోబర్‌లో జరిగిన 'గూగుల్ ఫర్ ఇండియా 2024'సదస్సులో భారత్‌లో జీసెక్ ఏర్పాటు చేస్తున్నట్లు గూగుల్ ప్రకటించింది. దీని ఏర్పాటుకు గత ఏడాది డిసెంబర్ 4న తెలంగాణ ప్రభుత్వంతో ఒప్పందం కుదుర్చుకుంది. అంతర్జాతీయ సెక్యూరిటీ హబ్‌గా జీసెక్ అధునాతన భద్రత, ఆన్‌లైన్ భద్రతా ఉత్పత్తుల అభివృద్ధిలో కీలకపాత్ర పోషిస్తుంది. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఆధారిత భద్రత, అత్యాధునిక పరిశోధన రంగంలో పనిచేస్తున్న నిపుణులకు ఇది సహకార వేదికగా ఉపయోగపడుతుంది. జీసెక్ ద్వారా ఐటీ రంగంలో వేలాది మందికి ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉద్యోగాల కల్పన జరుగుతుంది.

## బేగంపేట్ ఎయిర్‌పోర్ట్‌కు బాంబు బెదిరింపు



సనత్‌నగర్

బేగంపేట్ ఎయిర్‌పోర్ట్‌కు బాంబు బెదిరింపు మెయిల్ కలకలం రేపింది. విమానయానానికి సంబంధించి ఇటీవల వరుస ఘటనలు చోటుచేసుకుంటున్న నేపథ్యంలో ఈ బాంబు బెదిరింపు కాల్ అందరినీ కలవరానికి గురిచేసింది. ఎయిర్‌పోర్ట్‌ను పేల్చేసేందుకు బాంబులు పెట్టామంటూ గుర్తుతెలియని వ్యక్తి ఎయిర్‌పోర్ట్‌కు మెయిల్ చేసి ఉరుకులు పరుగులు పెట్టించాడు. వెంటనే ఎయిర్‌పోర్ట్ ఉద్యోగులు, సిబ్బంది బయటకు పరుగులు తీశారు. తెలంగాణ స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్, సెంట్రల్ ఇండస్ట్రియల్ సెక్యూరిటీ ఫోర్స్, ఇతర భద్రతా బలగాలు వెంటనే అప్రమత్తమయ్యాయి. పోలీసు జాగిలాలు, బాంబు ఎక్స్‌ప్లోజివ్ నిపుణులు, బాంబు డిటెక్షన్ స్క్వాడ్ రంగంలోకిదిగి ఎయిర్‌పోర్ట్‌ను అణువణువూ గాలించి తనిఖీలు చేపట్టారు. దాదాపు రెండు గంటలపాటు క్షుణ్ణంగా తనిఖీలు చేపట్టిన భద్రతా బలగాలు బాంబు లేదని నిర్ధారించడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. మెయిల్ పంపిన వ్యక్తి గురించి తెలుసుకునేందుకు సైబర్ క్రైమ్ అధికారులు దర్యాప్తు ముమ్మరం చేశారు.

## తప్పుదోవ పట్టించేలా సీఎం అబద్ధాల ప్రవాహం



-మొదటిపేజీ తరువాయి

మోకాలుకు లంకె పెట్టి మాట్లాడటంలో రేవంత్‌రెడ్డి సిద్ధహస్తులని మరోసారి రుజువైంది. ఎపెక్స్ కౌన్సిల్ మీటింగ్‌లో కేసీఆర్ చెప్పిన వాటిని ముఖ్యమంత్రి వక్రీకరించారు. రాజకీయ లబ్ధి పొందాలనే వక్ర బుద్ధే తప్ప.. తెలంగాణ నీటి ప్రయోజనాలు కాపాడాలనే తపన రేవంత్‌కు లేదు. గోదావరి-కృష్ణా నదుల అనుసంధానం ప్రాజెక్టుల విషయంలో తెలంగాణను సంప్రదించకుండా ఎట్టి పరిస్థితుల్లోనూ ముందుకు పోకూడదని, ఒకవేళ వెళ్తే అందుకు తెలంగాణ అంగీకరించదని కేసీఆర్ ఎజెండా 5లో స్పష్టంగా పేర్కొన్నారు. ఈ విషయాన్ని కావాలని దాచిపెట్టి, స్వార్థపూరిత రాజకీయ లక్ష్యాల కోసం సీఎం అసత్యాలను ప్రజల ముందు ఉంచారు. మీడియాను సైతం తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేశారు. అబద్ధాల పునాదుల మీద జరిగిన ఈనాటి రేవంత్ తతంగాన్ని ప్రజలు విశ్వసించరు" అని హరీశ్‌రావు పేర్కొన్నారు.

# టోల్ చెల్లింపులు సులువుగా చౌకగా టోల్ పాస్

న్యూఢిల్లీ

జాతీయ రహదారులపై తరచూ ప్రయాణం చేసే వాహనదారులకు కేంద్రం శుభవార్త చెప్పింది. టోల్ చార్జీల నుంచి ఉపశమనం కలిగించే ఉద్దేశంతో నాన్ కమర్షియల్ ప్రైవేట్ వాహనాల కోసం ఫాస్టాగ్ ఆధారిత వార్షిక పాస్‌ను ప్రవేశపెట్టింది. ఇది ఆగస్టు 15 నుంచి అందుబాటులోకి వస్తుంది. ఈ వార్షిక పాస్ ధరను రూ. 3 వేలుగా నిర్ణయించింది. యాక్టివేట్ అయిన తేదీ నుంచి ఏడాది కాలం లేదా 200 ట్రిప్పుల వరకు (ఏది ముందు పూర్తయితే అది) పాస్ చెల్లుబాటు అవుతుంది. పాస్టాగ్ ఆధారిత పాస్ వివరాలను కేంద్ర రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీ బుధవారం ఎక్స్ వేదికగా వెల్లడించారు. ఇబ్బందుల్లేని జాతీయ రహదారి ప్రయాణం కోసం ఓ ముందడుగు వేశామని ఆయన చెప్పారు. ఈ పాస్‌ను వాణిజ్యేతర ప్రైవేట్ వాహనాలు.. అంటే కార్లు, జీపులు, వ్యాన్లు మొదలగు వాటి కోసమే ప్రత్యేకంగా ప్రవేశపెడుతున్నామనితక్కువ ఖర్చుతో ఏవిధమైన ఇబ్బందుల్లేకుండా దేశం మొత్తం ప్రయాణించేందుకు పాస్‌ను తీసుకొచ్చామన్నారు. పాస్ యాక్టివేషన్, రెన్యువల్ కోసం రాజ్‌మార్గ్ యాప్‌తో పాటు ఎన్‌హెచ్ఏఐ, మోర్త్ అధికారిక వెబ్‌సైట్లలో ప్రత్యేక లింక్‌ను త్వరలో అందుబాటులో ఉంచుతామన్నారు. కాగా, ప్రధానంగా 60 కి.మీ. లోపే టోల్‌ప్లాజాలు ఉండటంపై వస్తున్న ఫిర్యాదుల పరిష్కారానికి ఈ కొత్త పాలసీని తీసుకొచ్చారు. ఒకేసారి చెల్లింపు విధానంతో టోల్ ప్లాజాల విషయంలో స్పష్టత తీసుకురావచ్చని ప్రభుత్వ చెప్పింది.ఇప్పటికే దేశవ్యాప్తంగా ఫాస్టాగ్ అమల్లో ఉంది. అయితే కొత్త విధానంతో వాహనదారులకు సులువైన, చవకయిన ప్రయాణం అందుబాటులోకి వస్తుందని ప్రభుత్వం




పేర్కొంది.

**ఫాస్టాగ్ పాస్‌లో విశేషాలు**

రూ.3 వేలు ఫిక్స్‌డ్ పేమెంట్ ఉంటుంది. 200 ట్రిప్పులు లేదా ఏడాది పాటు చెల్లుబాటు అవుతుంది.

దేశవ్యాప్తంగా హైవేలన్నింటికి వర్తిస్తుంది.

ప్రత్యేకంగా కార్లు, జీపులు, వ్యాన్లు వంటి ప్రైవేట్ ఫోర్ వీలర్స్‌కు మాత్రమే పాస్ ఇస్తారు.

ట్రిప్పుల పరిమితి లేదా గడువు పూర్తయ్యే వరకు ఫాస్టాగ్ నుంచి టోల్ మినహాయించరు.


ప్రస్తుతం ఫాస్టాగ్ ఉన్న వారు పాస్ కోసం కొత్తగా మరో ఫాస్టాగ్ తీసుకోవాల్సిన అవసరం లేదు. పాస్ కూడా తప్పనిసరి కాదు. పాస్ తీసుకోని వారు ఫాస్టాగ్ ద్వారా చెల్లింపులు చేయవచ్చు.

ఒక టోల్ ప్లాజాను దాటి వెళితే దానిని ఒక ట్రిప్పుగా, అదే టోల్ ప్లాజా నుంచి వెనక్కి వస్తే (రౌండ్ ట్రిప్) రెండు ట్రిప్పులుగా పరిగణిస్తారు. అంటే పాస్ తీసుకుంటే ఒక ట్రిప్పునకు రూ.15 చెల్లించినట్లు అవుతుంది.

ఏడాది గడువు తీరకుండా 200 ట్రిప్పుల పరిమితి పూర్తయిన వారు మళ్లీ పాస్‌ను కొనుక్కోవచ్చు. ఇలా ఎన్నిసార్లు అయినా పర్చేజ్ చేయవచ్చు.

# నేనేం చేస్తానో ఎవరికీ తెలియదు

ఇరాన్ వ్యవహారంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఇరాన్ ఇప్పటికే హద్దులు మీరి ప్రవర్తించిందని, దానిపై స్పందించడంలో చాలా జాప్యం జరిగిందని ఆయన అన్నారు. ఇజ్రాయెల్‌తో ఇరాన్‌కు కొనసాగుతున్న ఉద్రిక్తతల నేపథ్యంలో, ఈ వివాదంలో అమెరికా జోక్యం చేసుకుంటే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని ఇరాన్ సుప్రీం లీడర్ అయతొల్లా అలీ ఖమేనీ హెచ్చరించారు. ఈ నేపథ్యంలో ట్రంప్ చేసిన వ్యాఖ్యలు ప్రాధాన్యతను సంతరించుకున్నాయి. విలేకరులు అడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ, ఇరాన్‌పై లేదా ఆ దేశ అణు కేంద్రాలపై దాడులు చేసే ఆలోచన అమెరికాకు ఉందా అనే విషయాన్ని స్పష్టం చేయడానికి ట్రంప్ నిరాకరించారు. అయితే, టెహ్రాన్ తన పరిమితులను అతిక్రమించిందని, దీనిపై చర్యలు తీసుకోవడం ఇప్పటికే ఆలస్యమైందని ఆయన అభిప్రాయపడ్డారు. వచ్చే వారంలో లేదా అంతకంటే ముందుగానే చాలా కీలకమైన పరిణామాలు చోటుచేసుకోవచ్చని ఆయన సూచనప్రాయంగా తెలిపారు. "వారం క్రితం ఉన్న పరిస్థితులతో పోలిస్తే ఇప్పుడు చాలా మార్పు వచ్చింది. ఇరాన్‌పై ఇజ్రాయెల్



చేస్తున్న దాడుల్లో నేను జోక్యం చేసుకుంటానో లేదో చెప్పలేను. నేను ఏం చేయబోతున్నానో ఎవరికీ తెలియదు" అని డొనాల్డ్ ట్రంప్ పేర్కొన్నారు. వైట్‌హౌస్‌లో చర్చలు జరిపేందుకు ఇరాన్ ప్రతిపాదన చేసిందని చెబుతూనే, ఆ చర్చలు ఎప్పుడు, ఏ విధంగా జరుగుతాయనే వివరాలను వెల్లడించలేదు. ప్రస్తుతం టెహ్రాన్ తనను తాను రక్షించుకోలేని స్థితిలో ఉందని, ఆ దేశం వద్ద సరైన గగనతల రక్షణ వ్యవస్థలు కూడా లేవని ట్రంప్ వ్యాఖ్యానించారు. ఇరాన్ అగ్రనాయకత్వం గురించి అడిగిన ప్రశ్నకు, 'గుడ్‌లక్' అంటూ ట్రంప్ బదులిచ్చారు. టెహ్రాన్ విషయంలో తన యంత్రాంగానికి ఓపిక నశించిందని ఆయన స్పష్టం చేశారు. ఈ యుద్ధంలో అమెరికా జోక్యం చేసుకోవడంపై స్థానికంగా వ్యక్తమవుతున్న ఆందోళనల గురించి మాట్లాడుతూ, సుదీర్ఘకాలం యుద్ధం చేయాలనే కోరిక తమకు లేదని అన్నారు. ఇరాన్ వద్ద అణ్వాయుధాలు ఉండకూడదన్నదే తన ప్రధాన ఉద్దేశమని ఆయన పునరుద్ఘాటించారు. మరోవైపు, ఇరాన్ సుప్రీం లీడర్ అయతొల్లా అలీ ఖమేనీని ఉద్దేశించి అధ్యక్షుడు ట్రంప్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఖమేనీ ఎక్కడ దాక్కున్నారో తమకు తెలుసని, ఆయన సురక్షితంగానే ఉన్నారని ట్రంప్ అన్నారు. అయితే, ప్రస్తుతానికి ఆయన్ను అంతమొందించాలనే ఆలోచన లేదని, ఇరాన్ బేషరతుగా లొంగిపోవాలని, లేకపోతే పరిస్థితులు మరింత తీవ్రంగా మారతాయని హెచ్చరించారు. ట్రంప్ చేసిన ఈ వ్యాఖ్యలపై సుప్రీం లీడర్ ఖమేనీ తీవ్రంగా ప్రతిస్పందించారు. లొంగిపోయే ప్రసక్తే లేదని తేల్చిచెప్పారు. ఒకవేళ అమెరికా సైన్యం ఈ విషయంలో జోక్యం చేసుకుంటే, దాని పర్యవసానాలు చాలా తీవ్రంగా ఉంటాయని ఆయన హెచ్చరించారు.

# పాకిస్తాన్‌కు మోడీ వార్నింగ్

న్యూఢిల్లీ

సభ్య దేశం కాకపోయినా భారత్‌కు ఈ ఏడాది జీ7 సమ్మిట్‌లో పాల్గొనే అవకాశం లభించడంతో ప్రధాని మోదీ కెనడాకు వెళ్లారు. అదే వేదికగా పాకిస్తాన్ ప్రేరేపిత ఉగ్రవాదంపై ప్రధాని మోదీ ప్రస్తావించారు. ఉగ్రవాదంపై పాక్ తీరును ఎండగట్టారు. కెనడాలోని కనానిస్కిస్‌లో మంగళవారం జరిగిన ఉ-7 సమ్మిట్లో భారత ప్రధాని నరేంద్ర మోదీ పాల్గొని ఉగ్రవాదంపై కలిసి పోరాటం చేద్దామని పిలుపునిచ్చారు. ఉ-7 సమ్మిట్ సందర్భంగా దక్షిణ కొరియా, మెక్సికో, దక్షిణాఫ్రికా, ఆస్ట్రేలియా అధినేతలను కలిశారు. తనకు అవకాశం ఇచ్చిన నేతలకు ప్రధాని మోదీ ధన్యవాదాలు తెలిపారు.కెనడాలోని కనానాస్కిస్‌లో జరిగిన ఉ7 ఔట్రీచ్ సెషన్‌లో ప్రధాని మోదీ మాట్లాడుతూ.. "ఏప్రిల్ 22న జమ్మూకాశ్మీర్ లోని పహల్గాంలో జరిగిన జరిగిన ఉగ్రవాద దాడి కేవలం ఆ ప్రాంతం మీద దాడి మాత్రమే కాదు, ప్రతి భారతీయుడి గుర్తింపు, గౌరవంపై జరిగిన దాడి. ఇది మొత్తం మానవాళిపై జరిగిన ఉగ్రదాడి. ఉగ్రవాదం మానవాళికి శత్రువు, అది ప్రతి ఒక్కరికీ ముప్పులాంటిది. ఇది ప్రజాస్వామ్య విలువలను కాపాడుకునే అన్ని దేశాలకు వ్యతిరేకం. ప్రపంచ శాంతి, శ్రేయస్సు కోసం, మన ఆలోచనలు, విధానాలు స్పష్టంగా ఉండాలి. ఏ దేశమైతే ఉగ్రవాదాన్ని సమర్థిస్తుందో అందుకు తగిన మూల్యం చెల్లించాల్సి ఉంటుంది." అన్నారు. ప్రధాని మోదీ మాట్లాడుతూ.. ఒకవైపు అన్ని రకాల ఆంక్షలు విధించడానికి మేం సిద్ధంగా ఉన్నాము. మరోవైపు, ఉగ్రవాదాన్ని బహిరంగంగా సమర్థించే దేశాలకు రిటర్న్ గిఫ్ట్‌లు సైతం లభిస్తున్నాయి. దురదృష్టవశాత్తు, గ్లోబల్ సౌత్ దేశాలు అనిశ్చితి, సంఘర్షణలతో ఎక్కువ ప్రభావితం అవుతున్నాయి. ఆహారం, ఇంధనం, ఎరువులు, ఆర్థిక సంబంధిత సంక్షోభాలతో వారు ప్రభావితం అవుతున్నారు. ఆ దేశాల్లో నెలకొన్న అనిశ్చితి, సమస్యలను ప్రపంచ వేదికపైకి తీసుకురావడాన్ని భారతదేశం తన బాధ్యతగా భావిస్తుందని" పేర్కొన్నారు.ప్రధాని మోదీకి కనానిస్కిస్‌లో కెనడా



ప్రధాని మార్క్ కార్నీ ఘన స్వాగతం పలికారు. విదేశాంగ మంత్రిత్వ శాఖ అధికార ప్రతినిధి రణధీర్ జైస్వాల్ 'ఛీ'లో పోస్ట్ చేస్తూ, "ప్రపంచ పురోగతి, సహకారం కోసం అడుగులు పడుతున్నాయి. కెనడా ప్రధాని మార్క్ జె. కార్నీ కెనడాలోని కనానిస్కిస్‌లో జరిగిన ఉ-7 సమ్మిట్‌లో ప్రధాని నరేంద్ర మోదీకి స్వాగతం పలికారని" అని రాసుకొచ్చారు.

**ట్రంప్ కు డైరక్ట్ కౌంటర్**

భారత్-పాక్ మధ్య యుద్ధం ఆపింది నేనే అంటూ పదేపదే చెప్పుకుంటున్న అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌కి మోదీకి గట్టి డోస్ ఇచ్చారు. "మీకు అంత సీన్ లేదు" అని అర్థం వచ్చేలా క్లాస్ తీసుకున్నంత పనిచేశారు. మీ జోక్యాన్ని ఎవ్వరూ అడగలేదంటూ ట్రంప్‌కి తేల్చిచెప్పారు ప్రధాని మోదీ. భారత్, పాక్ మధ్య ట్రంప్ మధ్యవర్తిత్వం ప్రకటనను ప్రధాని మోదీ ఖండించారు. జమ్ముకశ్మీర్‌పై భారత్-పాక్ మధ్య ఎవరి మధ్యవర్తిత్వం అవసరం లేదని కూడా స్పష్టం చేశారు. ఇక ముందు కూడా ఒప్పుకునే ప్రసక్తే లేదని అన్నారు.ట్రంప్ విజ్ఞప్తి మేరకు 35 నిమిషాల పాటు మోదీ ఫోన్ కాల్ మాట్లాడారు. ఈ సందర్భంగా.. "కాల్పుల విరమణపై పాక్‌తో మేం నేరుగా చర్చించాం. పాక్ విన్నపం మేరకు కాల్పుల విరమణపై చర్చించాం. ఆపరేషన్ సింధూర్ కొనసాగుతూనే ఉంది." ప్రధాని అన్నారు. వాస్తవానికి ఈ విషయాన్ని మోదీ నేరుగా ట్రంప్‌కే చెప్పాల్సి ఉంది. కానీ కెనడాలో ఇద్దరు నేతల సమావేశం జరగలేదు. కానీ ఇరాన్-ఇజ్రాయెల్ ఉద్రిక్తతల నేపథ్యంలో ట్రంప్- హుటాహుటిన అమెరికాకు బయల్దేరారు. మోదీని కలుసుకోలేకపోయిన ట్రంప్, ఆయనతో ఫోన్‌లో మాట్లాడినట్లు భారత విదేశాంగశాఖ కార్యదర్శి విక్రమ్ మిస్రి వివరించారు.కెనడాలో ఉ7 సమ్మిట్‌లో పాల్గొని ప్రధాని మోదీ క్రొయేషియా వెళ్లారు. దానికి ముందు తిరుగు ప్రయాణంలో అమెరికా వస్తారా అని ట్రంప్ ప్రధాని మోదీని అడిగారు. ప్రస్తుత షెడ్యూల్ కారణంగా అది కుదరదని మోదీ, ట్రంప్‌తో అన్నారు. అయితే త్వరలో సమావేశం కావాలని నిర్ణయం తీసుకున్నారు. అలాగే ఇరాన్-ఇజ్రాయెల్ యుద్ధంపైనా కూడా చర్చించారు. రష్యా-ఉక్రెయిన్ నేరుగా మాట్లాడుకోవాలని మోదీ అభిప్రాయపడ్డారు.

## ఇండోనేసియాలో బద్దలైన అగ్నిపర్వతం

దిల్లీ

తూర్పు ఇండోనేసియాలోని లెవోటోబి లకి-లకి అగ్నిపర్వతం మరోసారి బద్దలైంది. భారీ విస్ఫోటనం కారణంగా దాదాపు 10 కి.మీ. ఎత్తు వరకూ బూడిద ఎగసిపడింది. మంగళవారం సాయంత్రం నుంచి బుధవారం మధ్యాహ్నం వరకు అగ్నిపర్వతం పలుమార్లు బద్దలవుతూనే ఉంది. దీంతో పుట్టగొడుగు ఆకారంలో బూడిద ఆకాశంలో అలుముకుంది. 150 కి.మీ దూరం నుంచి కూడా ఇది స్పష్టంగా కనిపించిందని అధికారులు వెల్లడించారు. విస్ఫోటనం కారణంగా అగ్నిపర్వతం సమీప గ్రామాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించారు. గతేడాది నవంబరులో లకిలకి పర్వతం బద్దలు కావడంతో 9మంది మరణించారు. ఈ ఏడాది మార్చిలోనూ అగ్నిపర్వతం పలుమార్లు బద్దలైంది. తాజా విస్ఫోటనం కారణంగా విమానాల రాకపోకలపై ప్రభావం పడింది. భారత్, సింగపూర్, ఆస్ట్రేలియా వంటి దేశాల నుంచి బాలికి వచ్చే పలు అంతర్జాతీయ విమానాలను రద్దు చేశారు. తూర్పు ఇండోనేసియాలోని నుసా టెంగారా ప్రావిన్స్‌లోని విమానాశ్రయాన్ని మూసివేసినట్లు సంబంధిత అధికారులు వెల్లడించారు.


**3 అంతర్జాతీయ విమానాల రద్దు**

సాంకేతిక, నిర్వాహణపరమైన సమస్యలతో ఎయిరిండియా విమానాయాన సంస్థ బుధవారం మూడు అంతర్జాతీయ విమానాలను రద్దు చేసింది. వీటిలో టోరంటో-దిల్లీ ఏఐ188, దుబాయ్- దిల్లీ ఏఐ996 విమాన సర్వీసులను బోర్డింగ్  సమయంలో రద్దు చేయడం గమనార్హం. ఇండోనేసియాలో లకి-లకి అగ్నిపర్వతం బద్దలుకాగా ఆకాశంలో పెద్ద ఎత్తున బూడిద కమ్ముకోవడంతో దిల్లీ-బాలి విమానాన్ని ప్రయాణం మధ్యలోనే ఎయిరిండియా వెనక్కు రప్పించింది.

**మొరాయించిన ఇండిగో విమానం తలుపు**

దిల్లీ నుంచి రాయ్‌పుర్ చేరుకున్న ఇండిగో విమానం తలుపు తెరచుకోకపోవడంతో ప్రయాణికులు సుమారు 40 నిమిషాల పాటు లోపలే ఉండిపోవాల్సి వచ్చింది. సాంకేతిక సమస్యను పరిష్కరించడంతో డోర్ తెరచుకుంది. 6ఇ-6313 విమానంలో ఛత్తీస్‌గఢ్ మాజీ సీఎం భూపేశ్ బఘేల్, రాయ్‌పుర్ మేయర్ మీనల్ చౌబే తదితరులు ఉన్నారు.

## దేశంలో మళ్లీ కరోనా అలజడి



దేశవ్యాప్తంగా ఇటీవల కరోనా వైరస్ కేసులు మళ్లీ పెరుగుతుండటం ఆందోళన కలిగిస్తోంది. ఈ తాజా కేసుల పెరుగుదలకు ఒమిక్రాన్‌కు చెందిన నాలుగు కొత్త ఉపరకాలే (సబ్ వేరియంట్లు) కారణమని పుణెలోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ వైరాలజీ (ఎన్ఐవీ) నిర్ధారించింది. జీనోమ్ సీక్వెన్సింగ్ ద్వారా ఈ కొత్త ఉపరకాలను గుర్తించినట్లు శాస్త్రవేత్తలు వెల్లడించారు. ఈ పరిశోధన ఫలితాలు వ్యాక్సిన్‌ల సామర్థ్యాన్ని అంచనా వేయడంలో ఉపయోగపడతాయని వారు తెలిపారు. దేశవ్యాప్తంగా నమోదవుతున్న కరోనా కేసుల నమూనాలను విశ్లేషించినప్పుడు ఒమిక్రాన్‌కు చెందిన నాలుగు ఉపరకాలు వెలుగులోకి వచ్చినట్లు ఎన్ఐవీ-పుణె డైరెక్టర్ డాక్టర్ నవీన్ కుమార్ వివరించారు. "మేము వీటిని ఎల్ఎఫ్.7, ఎక్స్ఎఫ్‌జీ, జేఎన్.1.16, ఎన్‌బీ.1.8.1 వేరియంట్లుగా గుర్తించాం. మొదట్లో జేఎన్.1.16 వేరియంట్ వల్ల కేసులు పెరిగినా, ఈ ఏడాది మే నెల నుంచి ఎక్స్ఎఫ్‌జీ వేరియంట్ ప్రభావం ఎక్కువగా కనిపిస్తోంది. ఎల్ఎఫ్.7, ఎల్‌పీ.81.2 అనే రెండు వేరియంట్లు కలిసి ఎక్స్ఎఫ్‌జీగా రూపాంతరం చెందాయి" అని డాక్టర్ నవీన్ కుమార్ తెలిపారు. కొత్త వేరియంట్లను ఎప్పటికప్పుడు గుర్తించి, వాటి జన్యుక్రమాన్ని విశ్లేషించే ప్రక్రియ నిరంతరం కొనసాగుతోందని ఆయన చెప్పారు. ఈ ఏడాది ఏప్రిల్ రెండో వారం నుంచి దేశంలో కరోనా కేసుల సంఖ్య క్రమంగా పెరుగుతూ వస్తోంది. కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ విడుదల చేసిన తాజా గణాంకాల ప్రకారం, ప్రస్తుతం దేశవ్యాప్తంగా 6,483 కొవిడ్-19 యాక్టివ్ కేసులు ఉన్నాయి. ఈ ఏడాది జనవరి 1 నుంచి ఇప్పటివరకు కరోనా కారణంగా 113 మంది మరణించినట్లు అధికారిక లెక్కలు చెబుతున్నాయి. ముఖ్యంగా కేరళలో కొవిడ్ ప్రభావం ఎక్కువగా ఉండగా, గుజరాత్, కర్ణాటక, ఢిల్లీ రాష్ట్రాల్లో కూడా వైరస్ వ్యాప్తి అధికంగానే ఉంది. అయితే, ప్రస్తుతానికి ఇన్ఫెక్షన్ తీవ్రత తక్కువగానే ఉందని, బాధితులు ఎక్కువగా ఇళ్లలోనే ఉంటూ అవసరమైన జాగ్రత్తలు తీసుకుంటున్నారని అధికార వర్గాలు పేర్కొన్నాయి. వ్యాధి లక్షణాలు స్వల్పంగా ఉండటంతో ఆసుపత్రులలో చేరేవారి సంఖ్య తక్కువగానే ఉందని తెలుస్తోంది. అయినప్పటికీ, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, కొవిడ్ నిబంధనలు పాటించాలని నిపుణులు సూచిస్తున్నారు.

## అది ప్రతీ భారతీయుని ఆత్మపై దాడి

న్యూఢిల్లీ



ఉగ్రవాదానికి వ్యతిరేకంగా ప్రపంచమంతా ఐక్యంగా ముందుకు రావాలని ప్రధాని నరేంద్ర మోదీ పిలుపునిచ్చారు. కెనడాలో జరుగుతున్న జీ7 శిఖరాగ్ర సమావేశాల్లో పాల్గొన్న ఆయన ఉగ్రవాద ముప్పును ఎదుర్కోవడంలో ద్వంద్వ ప్రమాణాలను వర్తింపజేయయడం తగదని సూచించారు. జమ్ముకశ్మీర్‌లోని పహల్గామ్‌లో ఇటీవల జరిగిన ఉగ్ర దాడిని ప్రస్తావిస్తూ, ఈ ఘటనను భారతదేశంపైన, మానవత్వంపైన జరిగిన దాడిగా అభివర్ణించారు. ఉగ్రవాదంపై ద్వంద్వ ప్రమాణాలకు చోటు ఉండకూడదని, ఏప్రిల్ 22న జరిగిన ఉగ్రదాడి  ప్రతి భారతీయుడి ఆత్మపై జరిగిన దాడి అని ప్రధాని అన్నారు. ఉగ్రవాదానికి బహిరంగంగా మద్దతు ఇస్తున్న దేశాలకు ప్రతిఫలం లభిస్తున్నదన్నారు. ఉగ్రవాదం మానవాళికి శత్రువని, ప్రజాస్వామ్య విలువలను నిలబెట్టే అన్ని దేశాలకు  అది ఆటంకంగా నిలుస్తున్నదని ప్రధాని పేర్కొన్నారు. ప్రపంచ శాంతి, శ్రేయస్సు కోసం ప్రపంచమంతా స్పష్టమైన విధానంతో ముందుకు కదలాలని, అలాకాదని ఉగ్రవాదానికి మద్దతు ఇచ్చే ఏ దేశమైనా తగిన మూల్యం చెల్లించుకోవాల్సి ఉంటుందని ప్రధాని మోదీ అన్నారు.  పశ్చిమ ఆసియా దేశాలు అనిశ్చితి, సంఘర్షణలతో  తల్లడిల్లిపోతున్నాయిని, ఆయా దేశాల్లో ఆహారం, ఇంధనం, ఎరువులు,ఆర్థిక సంక్షోభాలు ఎదురవుతున్నాయన్నారు.  ఈ సమస్యల పరిష్కారానికి వీటిని ప్రపంచ వేదికపైకి తీసుకురావడాన్ని భారత్ తన బాధ్యతగా భావిస్తుందని ప్రధాని మోదీ పేర్కొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికలు: బీసీ రిజర్వేషన్ల సంక్లిష్టం

తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికలు మరోసారి సమీపిస్తున్న వేళ, బీసీ రిజర్వేషన్ల అంశం రాజకీయ, న్యాయ, సామాజిక వేదికలన్నింటినీ కలకలం రేపుతోంది. ముఖ్యంగా 2023 అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ తన ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన "బీసీలకు 42% రిజర్వేషన్" హామీ, ఇప్పుడు కార్యరూపం దాల్చే దశకు వచ్చినపుడు అనేక ప్రశ్నలు, సందేహాలు, అడ్డంకుల మధ్య దూసుకు పోతోంది. స్థానిక సంస్థల ఎన్నికల సమీపంలో బీసీ రిజర్వేషన్ల అంశం మరోసారి సమగ్ర చర్చకు దారి తీసింది. తెలంగాణలో ఇటీవల ప్రభుత్వంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ, ఎన్నికల ముందు ఇచ్చిన హామీలో బీసీలకు స్థానిక సంస్థల స్థాయిలో 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని స్పష్టంగా ప్రకటించింది. ఈ హామీ సామాజిక న్యాయ పరిరక్షణలో కొత్త ఒరవడి తీసుకు రాగలదా? లేక మరొకసారి రాజకీయ వాగ్దానంగా మిగిలి పోతుందా? అన్న ప్రశ్నలు ప్రజాస్వామ్య పరిరక్షక వర్గాలను ఆందోళనకు గురిచేస్తున్నాయి. భారత రాజ్యాంగం 73వ, 74వ సవరణల ద్వారా దేశంలో ప్రజాపాలన వికేంద్రీకరణ దిశగా పదునెక్కింది. గ్రామ పంచాయతీ నుండి మహానగర పాలక సంస్థల వరకు ఎన్నికల ద్వారా ఏర్పడే స్థానిక సంస్థలకు సముచితంగా ప్రజాప్రతినిధులను ఎంపిక చేసుకోవడంలో సామాజిక న్యాయం కీలకంగా మారింది. ఈ నేపథ్యంలో వెనుకబడిన వర్గాలైన ఎస్సీ, ఎస్టీ, బీసీ, మహిళలకు రిజర్వేషన్లు కల్పించి రాజకీయ ప్రాతినిధ్యాన్ని గట్టి చేయాలనే ఆవశ్యకత రాజ్యాంగమే గుర్తించింది. అయితే ఈ రిజర్వేషన్ల అమలులో అనేక అనిష్టపరిణామాలు, న్యాయ సవాళ్లు, రాజకీయ లబ్దిపరచు కునే ప్రయత్నాలు దర్శనమిస్తున్నాయి. ఇందులో ముఖ్యంగా బీసీ రిజర్వేషన్ల అంశం అత్యంత సంక్లిష్టంగా రూపాంతరం చెందింది. రాష్ట్రానికి రాష్ట్రానికి బీసీ వర్గీకరణలో భిన్నత ఉంది. బీసీలు సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా ఎటువంటి స్థితిలో ఉన్నారన్నదానిపై సమగ్ర అధ్యయనం చేయకుండానే వాటికి కోటాలను ఖరారు చేయడం ప్రజాస్వామ్యానికి ముప్పుగా మారుతోంది. సుప్రీంకోర్టు ఇచ్చిన అనేక తీర్పుల్లో బీసీలకు రిజర్వేషన్ అమలులో మూడు ప్రమాణాలను ఖచ్చితంగా పాటించాలని స్పష్టమైన మార్గదర్శకాలు ఇచ్చింది. ఒకటి – శాస్త్రీయంగా సేకరించిన డేటా ఆధారంగా బీసీల వెనుకబడిన స్థితిని నిర్ధారించాలి. రెండు –రిజర్వేషన్ల ప్రభావం ప్రజాస్వామ్య సమతుల్యంపై ఎలా ఉంటుందో పరిశీలించాలి. మూడవది – మొత్తం రిజర్వేషన్లు 50 శాతం మించకూడదు. ఈ నిబంధనల మధ్య కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 42 శాతం బీసీ రిజర్వేషన్ హామీ రాజ్యాంగ బద్ధతకు అనుగుణమా అనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి. తెలంగాణ రాష్ట్రంలో బీసీల సంఖ్య సుమారు 50 శాతం వరకు ఉన్నదని కొన్ని సర్వేలు సూచించినా, రాష్ట్ర స్థాయిలో శాస్త్రీయంగా ధృవీకరించిన డేటా ఇప్పటికీ అందుబాటులో లేదు. 2010లో సుప్రీంకోర్టు మహారాష్ట్ర స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంలో ఇచ్చిన తీర్పులో, లెక్కించ తగిన డాటా లేకుండా రిజర్వేషన్లు ఇవ్వడం సబబు కాదని స్పష్టం చేసింది. ఈ తీర్పు ఆధారంగా ఇటీవలే మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, మధ్యప్రదేశ్ వంటి రాష్ట్రాల్లో బీసీ



రిజర్వేషన్లపై ఎన్నికల ప్రక్రియ నిలిపివేయబడ్డ సందర్భాలు ఉన్నాయి. అదే బాటలో 2022లో ఆంధ్రప్రదేశ్ హైకోర్టు బీసీ రిజర్వేషన్ల గడిచిన అనుసరణలు సైతం వ్యతిరేకంగా తీర్పు ఇచ్చింది. ఈ పరిణామాల నేపథ్యంలో తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం 42 శాతం బీసీ రిజర్వేషన్ల అమలుకు ముందు ఆయా న్యాయ మార్గదర్శకాలను గౌరవించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఇటు బీసీ వర్గాలు మాత్రం 42 శాతం హామీ అమలుపై స్పష్టత కోరుతున్నాయి. దశాబ్దాలుగా స్థానిక సంస్థల రాజకీయాల్లో బీసీ వర్గాల అధికార ప్రాతినిధ్యం పెరిగినప్పటికీ, వాటిలోనూ కొద్ది వర్గాలకే పదేపదే అవకాశాలు లభిస్తున్నాయని విమర్శలు వినిపిస్తున్నాయి. బీసీల్లోని వివిధ ఉపవర్గాలకు న్యాయం జరగాలంటే, రిజర్వేషన్లలో శ్రేణీకరణ అవసరమని పలువురు నిపుణులు అభిప్రాయ పడుతున్నారు. కేంద్ర ప్రభుత్వం నియమించిన రోహిణీ కమిషన్ నివేదిక ప్రకారం, బీసీల్లో 15 శాతం వర్గాలే దాదాపు 80 శాతం రిజర్వేషన్‌ను వినియోగిస్తున్నాయని తేలింది. ఈ వాస్తవాల నేపథ్యంలో బీసీ రిజర్వేషన్ పెంపునే కాకుండా, ఆ రిజర్వేషన్ పంపిణీ పద్ధతి పట్ల కూడా స్పష్టత అవసరం. ఇంకా మరో సమస్య ఏమిటంటే, బీసీ రిజర్వేషన్ల అమలును స్థానిక రాజకీయ నాయకులు, పార్టీలు నియంత్రిస్తున్న విధానం. వాస్తవంగా సామాజికంగా వెనుకబడిన వారికి అవకాశం రావాల్సిన చోట, పార్టీ అధినేతల బంధువులు, అనుచరులు, అదే వర్గానికి చెందినవారే పదే పదే పదవులను అధిష్టించడ మవుతోంది. దీని వలన అసలు రిజర్వేషన్ ఉద్దేశానికి విరుద్ధంగా సామాజిక సమానత్వం దెబ్బతింటోంది. ఇక కాంగ్రెస్ హామీపై వస్తున్న విమర్శల్లో ఒకటి – ఎన్నికల ముందు ఇచ్చిన హామీకి స్పష్టమైన అమలుక్రమాలు లేకపోవడమే. బీసీ రిజర్వేషన్ 42 శాతం చట్టంగా అమలవ్వాలంటే అసెంబ్లీలో చట్టం చేయడమే కాకుండా, ప్రస్తుతం ఉన్న మహిళా, ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్లతో కలిపి మొత్తంగా 50 శాతం మించకుండా ఉండాలన్న రాజ్యాంగ పరిమితిని ఎట్టి పరిస్థితుల్లోనూ మించలేము. అటువంటి పరిస్థితిలో బీసీలకు అదనంగా రిజర్వేషన్ ఇవ్వాలంటే, కేంద్ర రాజ్యాంగ సవరణల సహకారం కూడా అవసరమవుతుంది. బీసీ రిజర్వేషన్ల అంశం కేవలం సంఖ్యల గణితం కాదనే విషయాన్ని గుర్తించాలి. ఇది శతాబ్దాల నాటి అసమానతల పరిహార యత్నం. ప్రజాస్వామ్యంలో ప్రతినిధిత్వం కేవలం ఓట్ల మీద ఆధారపడి ఉండకూడదు. సామాజికంగా వెనుకబడిన వర్గాలకి రాజకీయ ప్రాతినిధ్యం కల్పించాలన్నదే రిజర్వేషన్ లక్ష్యం. కానీ ఆ లక్ష్యాన్ని ఆచరణలో అమలు చేయాలంటే, సమగ్ర డేటా, శాస్త్రీయ పద్ధతులు, పారదర్శక విధానాలు, రాజకీయ సంకల్పం అవసరం. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ బీసీ వర్గాలకు ఆశను కలిగించినా, దానిని కార్యరూపం దాల్చించాలంటే రాజకీయ ప్రకటనలకన్నా పైగా చట్టబద్ధ ప్రణాళిక అవసరం. ఒకవేళ ప్రభుత్వం శాస్త్రీయంగా బీసీ జనాభా గణాంకాలను సేకరించి, హైకోర్టు – సుప్రీంకోర్టుల మార్గదర్శకాలను అనుసరిస్తూ, అవసరమైతే కేంద్రంతో రాజ్యాంగ సవరణపై చర్చ జరిపితేనే ఈ సమస్యకు సుస్థిర పరిష్కారం కనుగొన గలుగుతుంది. లేదంటే ప్రతి ఎన్నికల నాటికి ఇదే సమస్య రాజకీయం చెంది, బీసీల సామూహిక ఆకాంక్షలు ఒక రాజకీయ నినాదంగా మిగిలిపోతాయన్నది దురదృష్టకరం. బీసీ రిజర్వేషన్ల అంశం పై దృష్టి సారించే సమయం ఇది. ఇది కేవలం ఓట్ల కోసం తాత్కాలిక పథకంగా కాక, శాశ్వత సామాజిక న్యాయ సాధనగా మారేందుకు పాలకుల చిత్తశుద్ధి నిర్దేశకంగా నిలవాలి. ప్రజాస్వామ్యంలో నమ్మకం నిలబెట్టాలంటే, హామీల అమలు తప్పనిసరి. హామీలను కార్యరూపం దాల్చే విధంగా చట్టం, కార్యాచరణ రూపొందించి, సామాజిక న్యాయాన్ని సమగ్రమైన నైతికతతో స్థాపించడమే ఈ వ్యవస్థకు గౌరవం తీసుకురావగల మార్గం.

# నరమేధంపై గ్రేటా తెగువ

హిట్లర్, ముస్సోలినీలను మించి నరమేధం సాగిస్తున్న నెతన్యాహు సర్కారుపై, దానికి సమస్త వనరులను కట్టబెడుతున్న అమెరికా తీరుపై ప్రపంచవ్యాప్తంగా యువతలో ఆగ్రహం పెల్లుబుకుతోంది. పసిబిడ్డలు, మహిళలనుసైతం శత్రువులుగా చూస్తూ సహాయ కేంద్రాల వద్దకు ఆహారం కోసం వచ్చిన వారిని సైతం చంపుతున్న ఇజ్రాయిల్ దుర్మార్గం యువతను కదిలించివేస్తోంది. ప్రముఖ పర్యావరణ ఉద్యమకారిణి గ్రెటా థన్‌బర్గ్, పాలస్తీనా సంతతికి చెందిన యూరోపియన్ పార్లమెంట్‌లో ఫ్రెంచి సభ్యురాలు రిమాహసన్‌తోపాటు పన్నెండు మంది యువ కార్యకర్తల బఅందం ఈ నెల ఒకటిన సిసిలీ నుంచి బ్రిటీష్ నౌక మాడ్‌లీన్‌లో గాజాకు బయల్దేరింది. రెండో ప్రపంచ యుద్ధం తర్వాత ఆ స్థాయికి మించి 55 వేలమందికిపైగా అమాయ కులను, అందులోనూ అత్యధికంగా మహిళలు, చిన్నారులను ఇజ్రాయిల్ పొట్టన పెట్టుకుంది. ఆసుపత్రులు, పాఠశాలలు, శరణార్థి కేంద్రాలతో సహా కీలకమైన మౌలిక వసతులన్నింటినీ నాశనం చేసింది. ఇరవై లక్షలకుపైగా నివాసాలను భస్మీపటలం చేయడంతోపాటు డేరాల కింద తలదాచుకుంటున్న వారిని మాటిమాటికీ ఖాళీ చేయిస్తోంది. గాజాలోకి ఆహారం, ఇతర నిత్యావసరాలు తీసుకొచ్చే మానవతా సాయాన్ని సైతం అడ్డుకుంటోంది. పాలస్తీనా జాతి నిర్మూలన చేయాలన్న లక్ష్యంతో మానవతా విపత్తులోకి నెట్టిన ఇజ్రాయిల్ దుర్మార్గం మత, జాతి ఉన్మాదులకు మానవత్వం ఉండదనడానికి మరో రుజువు. ఈ ఘాతుకాలన్నీ అంతర్జాతీయంగా చర్చనీయాంశం చేయాలని, ఇజ్రాయిల్ సముద్ర దిగ్బంధనాన్ని ఛేదించి పిల్లల కోసం పాలు, ఆహార పదార్థాలు, అత్యవసర వైద్య పరికరాలు, ఇతర జీవనావసరాలను అందజేసేందుకు ఫ్రీడమ్ ఫ్లోటిల్లా ఆధ్వర్యాన బ్రిటీష్ నౌక మాడ్‌లీన్ బయల్దేరింది. గాజాకు 200 కిలోమీటర్ల దూరంలో అంతర్జాతీయ జలాల్లోనే ఈ నౌకను ఇజ్రాయిల్ నిర్బంధించడం, సహాయం అందకుండా చేయడం అమానుషం. నిర్బంధంలోకి తీసుకున్న గ్రెటా థన్‌బెర్గ్‌తో సహా నలుగురిని స్వదేశాలకు పంపివేసింది. ఇజ్రాయిల్ నిర్బంధంలోనే ఉన్న మిగిలిన వారు స్వదేశాలకు వెళ్లడానికి నిరాకరించి, ఆందోళన చేస్తున్నారు. తనను, తన సహచరులను అంతర్జాతీయ జలాల్లో కిడ్నాప్ చేశారన్న గ్రెటా ఇజ్రాయిల్ అధికారులు తమ పట్ల వ్యవహరించిన అమానవీయమైన తీరు పాలస్తీనియన్ల వేదనతో పోలిస్తే లెక్కలోకి రాదన్నారు. దిగ్బంధనాన్ని ఛేదించడం దేశాల చట్టపరమైన బాధ్యత, మనందరి నైతిక బాధ్యత అన్న ఐక్యరాజ్య సమితి ప్రత్యేక దూత ఫ్రాన్సెసా అల్బనీస్ మాటలను లెక్కచేయని ఇజ్రాయిల్, అమెరికాల తీరు దుర్మార్గం. ఈ ప్రతిఘటన ద్వారా ఇజ్రాయిల్ నరమేధాన్ని మరోసారి అంతర్జాతీయ సమాజం ముందుంచిన గ్రెటా థన్‌బర్గ్ బృందం కృషి అభినందనీయం. ఇంతటి రాక్షసకాండ సాగిస్తున్న ఇజ్రాయిల్‌కు నేటికీ అమెరికా వంత పాడుతూనే ఉంది. గ్రెటాకు కాస్త కోపం ఎక్కువనుకుంటా, ముందుగా ఆమె కోపాన్ని తగ్గించుకునే క్లాసులకు వెళ్లాలంటూ ట్రంప్ ఉచిత సలహా ఇచ్చారు. 'ఎముకలు క్రుళ్లిన, వయస్సు మళ్లిన సోమరులారా చావండి! నెత్తురుమండే శక్తులు నిండే సైనికులారా రారండి' అన్న శ్రీశ్రీ 'మరో ప్రపంచం' పిలుపు యువతకు అభ్యుదయ మార్గానికి దిశానిర్దేశం చేస్తూనే ఉంటుంది. అందువల్ల అటువంటి చచ్చు సలహాలు ఉద్యమకారుల స్ఫూర్తిని ఏమాత్రం ప్రభావితం చేయవు. ఇజ్రాయిల్ దుర్మార్గాలపై ఇటీవల అమెరికా గడ్డ మీద గర్జించిన యువ విజ్ఞాన వేత్త మేఘా వేమూరిని గుర్తు చేసుకోవడం అవసరం. 'మేము గ్రాడ్యుయేషన్ పూర్తి చేసుకుని మా జీవితంలో ముందుకు సాగడానికి సిద్ధమవుతుంటే, గాజాలో విశ్వవిద్యాలయాలే లేకుండా పోయాయి' అంటూ తన భవిష్యత్‌ను సైతం పణంగా పెట్టి ప్రశ్నించిన ఆమె తీరు యువతకు స్ఫూర్తిదాయకం. పాలస్తీనాకు అనుకూలంగా మాట్లాడటమే నేరమన్నట్టు ప్రతిష్టాత్మక హార్వర్డ్ సహా పలు యూనివర్సిటీలకు నిధులను నిలిపివేస్తున్న, విద్యార్థులను విచక్షణా రహితంగా అరెస్టులు చేస్తూ, బేడీలు వేసి పంపిస్తున్న మితవాద ట్రంప్ పాలనలో భారత సంతతికి చెందిన మేఘా చూపినపాటి తెగువ చూపలేని మోడీ సర్కారు తీరు సిగ్గుచేటు. మనదేశంలో పెరుగుతున్న ఉన్మాదాన్ని ఆదిలోనే అడ్డుకోవడం ఎంత అత్యవసరమో ఇజ్రాయిల్ పరిణామాలు హెచ్చ రిస్తున్నాయి. దురాక్రమణదారైన ఇజ్రాయిల్ పట్ల సందిగ్ధ, బుజ్జగింపు ధోరణిని ఇప్పటికైనా కేంద్రం విడనాడాలి. అమాయకుల ఊచకోతను, యుద్ధ నేరాలను ఖండించాలి. సైనిక, భద్రతా సహకారాన్ని నిలిపివేయాలి. శతాబ్దానికిపైగా పాలస్తీనాకు అండగా నిలిచిన మనదేశ చారిత్రక వైఖరిని కొనసాగించాలి. కేంద్రంపై ఒత్తిడిని పెంచేందుకు సంఘీభావం కోసం ఇచ్చిన వామపక్షాల పిలుపునకు సమస్త ప్రజాస్వామ్య, లౌకిక శక్తులు, పార్టీలు, శాంతికాముకులు మద్దతుగా నిలవాలి.

# గణిశాస్త్ర మేధావి బ్లేజ్ పాస్కల్

అన్ని వయసులవారూ నేడు వాడే చిన్ని యంత్రం కాలుక్యులేటరు. కూడికలు, తీసివేతలు, హెచ్చ వేతలు, భాగహారాలు … ఒకటేమిటి, లెక్కల్లో వచ్చే ప్రత్రి అంశాన్నీ అతివేగంగా పరిష్కరించి తెరమీద చూపిస్తుంది. ఇది విద్యార్థులకు, వ్యాపార సంస్థలకు, అనేకులకు అనేక విధాలుగా ఉపయోగ పడుతుంది . దీన్ని కనుగొన్నశాస్త్రజ్ఞుడే బ్లెయిస్ పాస్కల్. పాస్కల్ (జూన్ 19, 1623 – ఆగష్టు 19, 1662) పాస్కల్ సూత్రం కనిపెట్టిన శాస్త్రవేత్త. ప్రఖ్యాతి గాంచిన గణిత శాస్త్రవేత్త, భౌతిక శాస్త్రజ్ఞుడు, ఆధ్యాత్మిక తత్వవేత్త. బ్లేజ్ పాస్కల్ జూన్ 19, 1623 న ఫ్రాన్స్ యొక్క దక్షిణ –మధ్య ప్రాంతంలో ఆవర్న్ ప్రాంతంలో క్లెర్మాంట్‌లో జన్మించాడు. ఈ ప్రాంతం ఉంది. చిన్న వయసులోనే మరణించిన గణిత మహా మేధావి. ఫ్రాన్స్‌కి చెందిన పాస్కల్ 7 యేండ్ల వయస్సు నుండే జామెట్రీ పట్ల విపరీతమైన ఆసక్తిని ప్రదర్శిస్తూ అందరినీ ఆశ్చర్య పరచే వాడట, 12 ఏళ్ళ వయస్సులోనే ఒక త్రిభుజం లోని మూడు కోణాల మొత్తం రెండు లంబకోణాల మొత్తానికి సమానంగా ఉంటుందనే సిద్ధాంతాన్ని ప్రవేశ పెట్టాడు. దీంతో ఈయన తండ్రి పాస్కల్ ను గణితం చదవడానికి ఎక్కువగా ఆసక్తి చూపాడు. అందరూ వేనోళ్ళ కొనియాడుతున్న "యూనివర్సల్ థీరం ఆఫ్ జామెట్రీ" పాస్కల్ రూపొందించినదే. పదహారేళ్ల వయసులో శంఖు పరిచ్ఛేదాల గురించి గొప్ప వ్యాసం రాసి మహామహా గణితవేత్తలే ముక్కున వేలు వేసుకునేట్టు చేశాడు పాస్కల్. ఆ కృషిలో బయట పడ్డదే పాస్కల్ సిద్ధాంతంగా తరువాత పేరు పొందింది. శంఖు పరిచ్ఛేదంలో అంతర్లిఖితమైన ఏదైనా షడ్భుజి యొక్క అభిముఖంగా ఉండే అంచులని కలుసుకునే వరకు పొడిగిస్తే, ఆ మూడు జతల అభిముఖ అంచులూ కలిసే మూడు ఖండన బిందువులూ ఒకే సరళరేఖలో ఉంటాయి. ఈ సిద్ధాంతం ప్రకారం… షడ్భుజి ఆరు భుజాలు (లేదా బాహువులు) గల బహుభుజి. ఆ భుజాలు సమానంగా ఉండనక్కర్లేదు. ఆరు భుజాలు ఉన్నాయి గనుక ఒకటోది, నాలుగోది అభిముఖంగా ఉంటాయి. అలాగే 2-5, 3-6 జతల భుజాలు కూడా అభిముఖంగా ఉంటాయి. ఈ అభిముఖంగా ఉండే భుజాల జతలని పొడిగిస్తే ఎక్కడో అక్కడ కలుస్తాయి. అలా వచ్చిన మూడు ఖండన బిందువులు ఒకే సరళ రేఖ మీద ఉంటాయని సిద్ధాంతం చెప్తుంది. పాస్కల్ సిద్ధాంతం 1639 లో ప్రచురించ బడింది, "ది కోనిక్స్ ఎస్సే". పాస్కల్ యొక్క ఆధ్యాత్మిక



షడ్భుజి అని పిలుస్తారు. ఆయనకు 17 ఏళ్ళు వచ్చినప్పుడు ప్రముఖ గణిత శాస్త్రజ్ఞుడు డెస్ కార్టెస్ ఆయనలో ఒక గొప్ప మేధావిని చూసి ప్రశంసించాడు. అంతటి సమర్థుడు బ్లెయిసీ పాస్కల్. పాస్కల్ త్రిభుజం గురించి, దాని లక్షణాల గురించి 20ఏళ్ళ వయసుల ఓ పుస్తకం రాశాడు. పాస్కల్ జీవితమంతా ఫ్రాన్స్ లోనే గడిచింది. ఆయన తండ్రి అక్కౌంటెంట్ గా పని చేసేవాడు. రాత్రీ పగలూ లెక్కలు చేసేవాడు. తండ్రి పడుతున్న కష్టం చూచి పాస్కల్ లెక్కలు చేసే యంత్రాన్ని రూపొందించాడు. ఈ కాలిక్యులేటింగ్ మెషిన్ కూడికలు, తీసివేతలు, గుణింతాలు, భాగహారాలు వంటివి చేసిపెట్టేది. ఆ మెషీన్ పాస్కల్ తండ్రికి ఎంతగానో ఉపయోగపడేది. అయితే ఈ యంత్రాన్ని తయారు చేయటానికి ఎవరూ ముందుకు రాలేదు. కారణం దానికయ్యే ఖర్చు ఎక్కువ కావటమే. అయినప్పటికీ చాలా కాలం తరువాత 1892 విల్లియం బరగ్స్ అనే అమెరికన్ పాస్కల్ నమూనాను ఆధారంగా చేసుకునే ఓ కాలిక్యులేటింగ్ మెషీన్ రూపొందించాడు. పాస్కల్ సూత్రం తెలియని విద్యార్థి ఉండరు. ద్రవ పదార్థంలో ఏదైనా ఒక బిందువు వద్ద పీడనాన్ని ఉపయోగించడం జరిగితే ఆ పీడన ప్రభావం ఆ ద్రవ పదార్థం అన్ని పైపులకు సమానంగా విస్తరిస్తుంది. ఈ సూత్రాన్ని ఆధారంగా చేసుకుని సిరెంజ్ ని, హైడ్రాలిక్ ప్రెస్ ను, హైడ్రాలిక్ బ్రేక్ ను రూపొందించటం జరిగింది. పాస్కల్ ఒక త్రిభుజాన్ని కూడా నిర్మించాడు. దీన్ని పాస్కల్ త్రిభుజం అంటారు. ఈ త్రిభుజం సహాయంతో ప్రాబబిలిటీ సమస్యలను సునాయాసంగా చేయవచ్చు. 1643 లో చేసిన గణిత శాస్త్రవేత్త మరియు భౌతిక శాస్త్రవేత్త ఎవాంజెలిస్టా టోరిసెల్లి రూపొందించిన ప్రయోగాలను పునరావృతం చేశాడు. 1646 నుండి పాస్కల్ శూన్యతను తనిఖీ చేసే ఎంపికలను అధ్యయనం చేయడానికి తనను తాను అంకితం చేసుకున్నాడు. 1653 లో పాస్కల్ వాతావరణ పీడనం గురించి ఒక గ్రంథాన్ని ప్రచురించాడు. హైడ్రో స్టాటిక్స్ అంశం చాలా వివరణాత్మక రీతిలో అభివృద్ధి చేయబడిన మొదటి గ్రంథంగా ఇది పరిగణించ బడుతుంది. పాస్కల్ శాస్త్రవేత్త మాత్రమే కాదు. తత్వవేత్త కూడా. రచయిత కూడ, మతపరమైన పుస్తకాలను ఎన్నింటినో రాసాడు. జామెట్రీ, ప్రాబబిలిటీ, హైడ్రోస్టాటిక్స్, ఎంటగ్రల్ కాలిక్యులస్ ు అంశాల మీద ఎన్నో విలువైన పరిశోధనలు చేశాడు. పాస్కల్ ప్రధాన రచనలు పాస్కల్ యొక్క సిద్ధాంతం, పాస్కలిన్, శూన్యత యొక్క ఉనికి లేదా వాతావరణ పీడనంపై ప్రయోగాలు. 1659 లో తీవ్ర అనారోగ్యం పాలై, పాస్కల్ 1662 లో కన్ను మూశాడు. మొదటి కాలిక్యులేటర్ నుండి మొదటి ప్రజా రవాణా సేవ వరకు ఆవిష్కరణలతో అతను చిన్న వయస్సు నుండే ప్రపంచాన్ని విప్లవాత్మకంగా మార్చాడు. ఆయన వెలువరించిన శాస్త్రీయ వాస్తవాలు మాత్రం ఎంతో మందికి మార్గ నిర్దేశం చేస్తున్నాయి.

# దాతల సహకారంతో ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేద్దాం







**సంస్థాన్ నారాయణపుర్, ( ప్రభాత సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపుర్ మండల కేంద్రంలో రిలయబుల్ ట్రస్టు లాంటి దాతల సహకారంతో ప్రభుత్వ బడులను చదువులమ్మ ఒడిగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామని జిల్లా విద్యాశాఖ అధికారి కే. సత్యనారాయణ తెలిపారు. హైదరాబాదుకు చెందిన రిలయబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సంస్థాన్ నారాయణపుర్ లోని జెడ్పి బాలికల బాలుర ఉన్నత పాఠశాలల 340 మంది విద్యార్థులకు రూ 3.50 లక్షల విలువైన స్కూల్ కిట్స్ ను యాదాద్రి భువనగిరి జిల్లా విద్యాశాఖ అధికారి కే సత్యనారాయణ చేతుల మీదుగా రిలయబుల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్ట్ తుపాకుల రవి అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖ అధికారి కే. సత్యనారాయణ మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాలలోనీ ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు దాతల సహకారంతో ఇంకా అత్యధిక ప్రామాణికమైన విద్యను అందించవచ్చునని అన్నారు. ప్రభుత్వ బడులను చదువులమ్మ ఒడి గా మార్చాలన్నదే ప్రభుత్వ సంకల్పం అని అన్నారు. విద్యార్థుల భవిష్యత్తు తరగతి గదిలోనే తీర్చిదిద్దు పడుతుందని, ఉత్తమ విద్యార్థులు దేశానికి ఎంతో అవసరమని అన్నారు. విద్యార్థులకు విద్యుత్ తో పాటు క్రమశిక్షణ నైతిక విలువలు నేర్పాలని ఉపాధ్యాయులకు సూచించారు. దాత రిలయబుల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ తుపాకుల రవిని శాలువాతో ఘనంగా సన్మానించారు.

**పేద విద్యార్థులకు ట్రస్టు సహకారం: రవి**

రిలయబుల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టి తుపాకుల రవి మాట్లాడుతూ, బీదరికంలో ఉన్న విద్యార్థులను ప్రోత్సహించడమే తమ ట్రస్టు లక్ష్యం అని అన్నారు. తాను మానవసేవయే భగవంతుని సేవగా భావిస్తానని తెలిపారు. క్రమశిక్షణతో, అంకిత భావంతో చదువుకొని రేపటి తరానికి మార్గదర్శకులు కావాలని అన్నారు. పట్టణ ప్రాంతాలలో కన్నా పల్లెల్లో చదువుతున్న విద్యార్థులకు పట్టుదల ఎక్కువ అని పేర్కొన్నారు. మండల అభివృద్ధి అధికారి కే. ప్రమోద్ కుమార్ మాట్లాడుతూ, విద్యార్థులు విశ్రమించకుండా శ్రమించాలని, చక్కటి జ్ఞాపకశక్తిని పెంపొందించుకోవాలని అన్నారు. మండల విద్యాశాఖ అధికారి జి. శ్రీనివాస్ మాట్లాడుతూ, ప్రజల, దాతల సహకారంతో నాణ్యమైన విద్యను అందించడానికి ప్రభుత్వ పాఠశాలలు కృషి చేస్తున్నాయని అన్నారు. సాహితీవేత్త బడుగు శ్రీరాములు మాట్లాడుతూ, విద్యార్థులు ప్రశ్నించే తత్వమును అలవర్చుకోవాలని, గురువులను గౌరవించాలనీ, దేశభక్తిని అలవర్చుకోవాలని, సౌశీల్యమును పెంచుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్తు బాలికల పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఉష, జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయురాలు రమాదేవి, ఉదయ, కేజీబీవీ ఎస్ ఓ శివరంజని, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పర్నే శివారెడ్డి, సుక్క సుదర్శన్, ఆముదాల పరమేష్ తదితరులు పాల్గొన్నారు.

# నిరంతరాయ విద్యుత్ సరఫరాకు పటిష్ట చర్యలు

**డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క మల్లు.. -1912 కు ఫోన్ చేస్తే విద్యుత్ సమస్య పరిష్కారం**

**20 వేల మెగా వాట్ల పునరుత్పాదక విద్యుత్ ఉత్పత్తి లక్ష్యంగా చర్యలు**

**విద్యుత్ అంబులెన్స్ ల ఆవిష్కరణ, విద్యుత్ ఉద్యోగుల హెల్త్ క్యాంపును ప్రారంభించిన డిప్యూటీ సిఎం**






**ఖమ్మం( సూర్య ప్రతినిధి )** రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలకు నాణ్యమైన నిరంతరాయ విద్యుత్ సరఫరాకు పటిష్ట చర్యలు తీసుకుంటున్నామని డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు.బుధవారం రాష్ట్ర డిప్యూటీ సీఎం ఆర్థిక ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు ఖమ్మం ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖల మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ టీజి ఎన్పిడిసిఎల్ సిఎండి కె వరుణ్ రెడ్డి లతో కలిసి విద్యుత్ అంబులెన్స్ లను ఆవిష్కరించి విద్యుత్ ఉద్యోగుల హెల్త్ క్యాంపును ప్రారంభించారు.ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ వరదల సమయంలో ఎవరు ఊహించని వేగంతో విద్యుత్ సరఫరా పునరుద్ధరణ చేసిన సిబ్బందికి ప్రత్యేక అభినందనలు తెలిపారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత విద్యుత్ శాఖలో పారదర్శకత తీసుకొని వచ్చిందని విద్యుత్ కార్మికుల సమస్యల పరిష్కారానికి ఎప్పటికప్పుడు సమయం కేటాయిస్తామని అన్నారు.రాష్ట్ర అభివృద్ధికి విద్యుత్ సరఫరా చాలా కీలకమని మన దగ్గర నిరంతరాయ విద్యుత్ సరఫరా అన్ని వర్గాలకు అందించేందుకు పకడ్బందీ చర్యలు చేపట్టామని సాంకేతిక సమస్యలు వాతావరణ పరిస్థితుల వల్ల విద్యుత్ సరఫరా అంతరాయం ఏర్పడినప్పుడు మరమ్మత్తు పనులు చేసే సమయంలో కార్మికులకు ప్రమాదాలు జరగకుండా తప్పని సరిగా భద్రతా చర్యలు పాటించాలని అన్నారు.దేశంలో ఎక్కడా లేని విధంగా విద్యుత్ శాఖలో పనిచేసే లైన్ మేన్ నుంచి సీఎండి వరకు కోటి రూపాయల ప్రమాద భీమా కల్పించడం జరిగిందని అన్నారు. కేటిపిఎస్ స్టేజి 7 వరకు హైడల్ విద్యుత్ ఉత్పత్తి కేంద్రాలు మొత్తం గత ఉమ్మడి రాష్ట్ర హయాంలో ఏర్పాటు చేశామని అన్నారు.ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత నూతన విద్యుత్ పాలసీ తీసుకొని వచ్చామని తెలిపారు. 2023 లో 15 వేల మెగావాట్ల విద్యుత్ పీక్ డిమాండ్ ఏర్పడిందని 2025 మార్చి లో ఇది 17 వేల 162 మెగా వాట్లకు చేరుకున్నప్పటికీ ఎక్కడ విద్యుత్ కోతలు కాకుండా చూసుకున్నామని అన్నారు.2029-30 నాటికి 26 వేల మెగా వాట్ల, 2034-35 నాటికి 33 వేల 773 మెగా వాట్ల విద్యుత్ డిమాండ్ ఏర్పడుతుందని అంచనాతో విద్యుత్ ఉత్పత్తి పెంచేందుకు చర్యలు చేపట్టామని అన్నారు. పునరుత్పాదక విద్యుత్ ఉత్పత్తి రంగంలో 20 వేల మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి లక్ష్యంగా చర్యలు తీసుకుంటున్నామని లక్ష కోట్ల రూపాయల వరకు ఇప్పటికే సోలార్ విద్యుత్ కేంద్రాల ఏర్పాటుకు ఎంఓయూ చేసుకున్నామని అన్నారు. బ్యాటరీ స్టోరేజ్ వంటి నూతన విద్యుత్ ఉత్పత్తి రంగాలను కూడా పరిశీలిస్తున్నా మని అన్నారు.వ్యవసాయ పంప్ సెట్లకు ఉచిత విద్యుత్ అందించేందుకు ప్రభుత్వం ప్రతి సంవత్సరం 11 వేల 500 కోట్ల చెల్లిస్తుందని అన్నారు. గృహ అవసరాలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ సరఫరా కోసం ప్రజా ప్రభుత్వం 2293 కోట్లను విద్యుత్ శాఖకు చెల్లించిందని అన్నారు. ప్రతి సంవత్సరం అన్ని వర్గాలు కలిపి దాదాపు 14 వేల కోట్ల రూపాయలు ప్రభుత్వం విద్యుత్ సంస్థలకు చెల్లించిందని అన్నారు.1912 ఫోన్ నెంబర్ కు ఫోన్ చేస్తే విద్యుత్ అంబులెన్స్ వచ్చి మరమ్మత్తు పనులు పూర్తి చేస్తుందని అంబులెన్స్ లో అవసరమైన సామాగ్రి, ఇంజనీర్, ట్రాన్స్ఫార్మర్ అందుబాటులో ఉంటాయని అన్నారు. ఈ సందర్భంగా రవాణా బీసీ సంక్షేమ శాఖల మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ సామాన్యుల జీవన ప్రమాణాలు పెరిగేందుకు విద్యుత్ శాఖ పని తీరు కీలకమని అన్నారు. ప్రజా ప్రభుత్వం ఆకాంక్షలకు అనుగుణంగా విద్యుత్ శాఖ సిబ్బంది వినియోగదారులకు మెరుగైన సేవలు అందించాలని అన్నారు. ఆర్టిసి కార్మికులు ప్రమాదవశాత్తు చనిపోతే కోటి రూపాయల బీమా వస్తుందని విద్యుత్ శాఖలో కూడా ఈ పథకం అమలు అవుతుందని మిగిలిన శాఖలలోని ఉద్యోగులకు కూడా ఇది అమలు చేయాలని అన్నారు. టీజి ఎన్పిడిసిఎల్ సిఎండి కె.%శ్రీ% వరుణ్ రెడ్డి మాట్లాడుతూ గత సంవత్సరం సెప్టెంబర్ లో వచ్చిన వరదల సమయంలో ఖమ్మం సర్కిల్ పరిధిలో 30 కోట్ల రూపాయల మేర నష్టం జరిగిందని విద్యుత్ సిబ్బంది యుద్ధ ప్రాతిపదికన పనిచేసి వారం రోజులలో ప్రతి గ్రామంలో విద్యుత్ సరఫరా పునర్వ్యవస్థీకరించారని తెలిపారు.ఓవర్ లోడింగ్ సమస్య ఉన్న దగ్గర నూతన లైన్స్ ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు చేసుకున్నామని వేసవి కాలంలో అత్యధికంగా డిమాండ్ వచ్చినప్పటికీ ఎక్కడ ఎటువంటి ఇబ్బంది లేకుండా విద్యుత్ సరఫరా చేసుకున్నామని అన్నారు. 1912 ద్వారా వచ్చిన ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించేందుకు విద్యుత్ అంబులెన్స్ దోహదపడతాయని ప్రతి అంబులెన్స్ లో సిబ్బందితో పాటు అడ్వాన్సు టూల్ కిట్ అందుబాటులో ఉంటుందని అన్నారు. విద్యుత్ సిబ్బందికి కోటి రూపాయల ప్రమాద భీమా అందించడంతో పాటు వారి ఆరోగ్యాన్ని కాపాడేందుకు వైద్య శిబిరం ఏర్పాటు చేశామని ప్రతి సిబ్బందికి అన్ని రకాల పరీక్షలు ఉచితంగా చేయడం జరుగుతుందని అన్నారు.అనంతరం ఎలక్ట్రికల్ సేఫ్టీ టూల్ కిట్లను విద్యుత్ సిబ్బందికి మంత్రి అందజేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు నగర మేయర్ పునుకొల్లు నీరజ అదనపు కలెక్టర్ పి శ్రీనివాస రెడ్డి విద్యుత్ శాఖ ఎస్ఈ ఇనుగుర్తి శ్రీనివాసాచారి ప్రజా ప్రతినిధులు విద్యుత్ శాఖ సిబ్బంది ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## రాయలసీమలో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల అభివృద్ధికి సహకరించండి

**న్యూఢిల్లీ:** పండ్లతోటల అభివృద్ధికి అన్నివిధాల అనుకూలమైన వాతావరణం కలిగిన రాయలసీమను హార్టికల్చర్ హబ్ గా తీర్చిదిద్దేందుకు సహకారం అందించాలని కేంద్ర ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమల మంత్రి చిరాగ్ పాశ్వాన్ కు మంత్రి నారా లోకేష్ విజ్ఞప్తిచేశారు. కేంద్రమంత్రి చిరాగ్ పాశ్వాన్ తో మంత్రి లోకేష్ న్యూఢిల్లీలో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ... రాయలసీమలో రైతులు మామిడి, అరటి, టమోటా, బత్తాయి, దానిమ్మ, డేట్స్ వంటి పండ్లతోటలను పెద్దఎత్తున సాగు చేస్తున్నారు. అయితే పంట చేతికొచ్చే సమయంలో గిట్టుబాటు ధర లభించక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. యువగళం పాదయాత్ర సందర్భంగా వారి కష్టాలను ప్రత్యక్షంగా చూశాను. ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాటు ద్వారా అక్కడి రైతులకు మెరుగైన రేట్లు లభించి ఆదాయం పెరిగే అవకాశం ఉంది.

## తీన్మార్ మల్లన్నను కలిసిన టీఆర్ఆర్ఎస్ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు అమృత



**హైదరాబాద్, ( ప్రభాత సూర్య):** హైదరాబాద్ బోడుప్పల్ లో క్యూ న్యూస్ ఆఫీసులో ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న ని బుధవారం మర్యాద పూర్వకంగా కలిసిన తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి రాష్ట్ర అధ్యక్షులు గోపి రజక, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు షాబాద్ అమృత , టిఆర్పిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కేతూరి రవి, రాష్ట్ర ఉపాధ్యక్షులు అక్కెనపల్లి గణేష్, రాష్ట్ర ఉపాధ్యక్షులు వైనాల లింగన్న , టీఆర్ఆర్ఎస్ జనగామ జిల్లా ఉపాధ్యక్షులు ఐతరాజు రాజు ,రజక సీనియర్ నాయకులు శంకర్ పల్లి బాల్ రాజ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేట్ పాఠశాలల్లో "ఫీజుల నియంత్రణ" చట్టాన్ని అమలుపర్చాలి!!

**జర్నలిస్టుల పిల్లలకు పూర్తి రాయితీతో విద్యనందించాలి.**

**బీసీ యువజన సంఘం మునుగోదు నియోజకవర్గ అధ్యక్షులు వీరమళ్ళ కార్తీక్ గౌడ్**



**సంస్థాన్ నారాయణపూర్, ( ప్రభాత సూర్య)** ప్రైవేటు పాఠశాలల్లో ఫీజుల నియంత్రణ చట్టాన్ని అమలుపరుస్తూ, విద్యాహక్కు చట్టం ప్రకారం ప్రైవేట్,కార్పొరేట్ పాఠశాలల్లో 25శాతం పేద విద్యార్థులకు విద్యనందించాలి అని బీసీ యువజన సంఘం మునుగోడు నియోజకవర్గ అధ్యక్షులు బుధవారం చౌటుప్పల్ లో ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్టంలో ప్రైవేట్ పాఠశాలల్లో విచ్చలవిడిగా నిబంధనలకు విరుద్ధంగా యూనిఫాం,పాఠ్యపుస్తకాల పేరుతో విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి "వేల రూపాయలను" తీసుకుంటున్నా..సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదు.ప్రభుత్వ గుర్తింపు లేని పాఠశాలలు ఏర్పాటు చేస్తున్నా అధికారులు "చోద్యం" చూస్తున్నారు.విద్యాహక్కు చట్టం ప్రకారం 25శాతం పేద,మధ్య తరగతి విద్యార్థులకు సీట్లు కేటాయించాలని నిబంధనలు ఉన్నప్పటికీ వాటిని ఎక్కడా అమలుపర్చడం లేదు.అమలుపర్చని పాఠశాలలపై చర్యలు తీసుకుంటూ రాష్ట్ర వ్యాప్తంగా ఖాళీగా ఉన్న ఎం.ఈ.వో పోస్టులను వెంటనే భర్తీ చేయాలి... అదేవిధంగా ఫిట్ నెస్ లేని స్కూల్ బస్సులను సీజ్ చేయాలని అన్నారు..అదేవిధంగా జర్నలిస్టుల యొక్క పిల్లలకి పూర్తి రాయితీతో కూడిన విద్యను అందించాలని అన్నారు.

## రోడ్డు పనులను పరిశీలించిన స్థానిక శాసన సభ్యులు



**ప్రభాత సూర్య మర్రిగూడ** రోడ్డు విస్తరణలో భాగంగా లెంకలపల్లి నుండి అంగడిపేట వరకు జరుగుతున్న రోడ్డు పనులను పరిశీలించిన స్థానిక మునుగోడు శాసన సభ్యులు మునుగోడు అభివృద్ధి శ్రీ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి గారు మండలం లంకలపల్లి గ్రామంలో రోడ్డు పనులను పరిశీలించడం జరిగింది ఈ కార్యక్రమంలో డిసిసిబి చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు మేకల ప్రమోద్ రెడ్డి మునుగోడు నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు అబ్బన రామకృష్ణ యాదవ్ మాల్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నక్క శ్రీనివాస్ యాదవ్ మరల మండలం పార్టీ అధ్యక్షులు రాందాస్ శ్రీనివాస్ మాజీ జెడ్పిటిసి మేతది యాదయ్య స్థానిక మాజీ సర్పంచ్ యాదవ్ పాక్ నాగేష్ యాదవ్ మాజీ ఎంపిటిసి ఏర్పుల శ్రీశైలం మాజీ ఉప సర్పంచ్ నందికొండ లింగారెడ్డి పెద్దమ్మ గుడి ఆలయం కమిటీ చైర్మన్ పెంబల లింగయ్య యాదవ్ వార్డు సభ్యులు చాపల రవి యాదవ్ పెంబర్ల గిరి యాదవ్ మర్రిగూడ మండల్ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు పగిళ్ల హరీష్ లంకలపల్లి గ్రామ ముదిరాజ్ సంఘం అధ్యక్షులు లెంకలపల్లి గ్రామ ప్రజలు మరియు తదితరులు పాల్గొన్నారు

## ఇందిరమ్మ ఇల్లు అంటేనే ఇందిరమ్మ ప్రభుత్వం



**ప్రభాత సూర్య మర్రిగూడ** : ఈరోజు మర్రిగూడ మండలంలో ఎర్రగండ్లపల్లి గ్రామంలో గౌరవ మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ గారి సహకారంతో మంజూరైన ఇంద్రమ ఇండ్లు మంజూరు అయిన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి శంకుస్థాపన భూమి పూజ చేసే కార్యక్రమంలో ప్రారంభించడం జరిగింది ఈ కార్యక్రమంలో మర్రిగూడ మండలం ఎంపీడీవో జి మునయ్య గారు హౌసింగ్ ఏఈ ఈశ్వర్ గారు గ్రామ సెక్రెటరీ శ్రావణ్ కుమార్ మరియు మర్రిగూడ మండలం అధ్యక్షుడు రామ్ దాస్ శ్రీనివాస్ మరియు గ్రామ ప్రజలతో కలిసి ఇంద్ర మా ఇండ్లకు ముగ్గుపోసి శంకుస్థాపన చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో రాందాస్ శ్రీనివాస్ మాజీ సర్పంచ్లు కాకులవరం అశోక్ రెడ్డి మార్కెట్ డైరెక్టర్ వెంకటేష్ కాంగ్రెస్ నాయకులు పాల్గొనడం జరిగింది

## నిజ జీవితంలో నీతి లేని సినిమా మనుషులకు గద్దర్ ఆవార్డులా..!



**సంస్థాన్ నారాయణపూర్, ( ప్రభాత సూర్య):** సినిమా రంగం మనుషులకు సమాజంలో జరిగే ప్రజాపోరటలతో, సమాజంలో జరిగే ఆత్మగౌరవ పారిటలతో, సమాజంలో జరిగే సామాజిక ఉద్యమాలను గౌరవించని మానవత్యం లేని మరుగుజ్జు సినిమా మనుషులు సినిమాలు తీసి డబ్బులు ఎలా సంపాదించాలని మాత్రమే ఆలోచన చేస్తారు.మానవత్యం కొల్పొయి ధనవంతులుగా జీవించటమే లక్ష్యంగా, మానవ సంస్కృతిని దిగజార్చిన మానషులే సినిమా మనుషులు.మానవ ప్రపంచంతోని సంబంధం లేని వింతబుద్ధి గల్గిన గ్రహాంతర వాసుల మాదిరిగా. సినిమా ప్రపంచం వింత మనుషులకు సమాజంలో షెడ్యూల్డ్ కులాల వారితోటి, షెడ్యూల్డ్ తెగల వారితోటి, దేశంలోని మేజారిటి కులాలైన ఓబిసిలతోని కనీసం సామాజిక సంబంధాలు ఉండవు.సినిమా మనుషులు సమాజంలో వుండే యే ఇతర కులాల వారితో సామాజిక సంబందాలు కొనసాగించడాని ఇష్టపడరు కేవలం అగ్ర కులాల వారితో తప్ప.సినిమా మనుషులు మద్రాసులో వున్నా హైదరాబాదులో వున్నా ప్రత్యేకమైన ప్రదేశాలను కేటాయించుకొని అక్కడ మాత్రమే స్థిరనివసాలు ఏర్పాటు చేసుకొంటారు. వారి దృష్టిలో వారు ఉండేది భూలోకంలో కాదు ఇంద్ర లోకంలో. ఇంద్ర లోకంలో మానవులకు స్థానం లేనట్టే సినిమా వారు నివసించే ప్రాంతాలలో సామాన్యులకు స్థానం లేదు.మానవ ప్రపంచం లో నివసిస్తూ సమాజాంలోని తోటి మానవులతో సామాజిక సంబందాలు కల్గి వుండని మనుషులే ఈ సినిమా మనుషులు. చిత్రమైన మనుషులు చిత్ర విచిత్రపు మనుషులు ఈ చలన చిత్రపు మనుషులు. మన దళిత కులాల,మన ఉత్పత్తి కులాల,మన సంచార కులాల కళలను విధ్వంసం చేస్తూ మన సకల వృత్తిపై ఉక్కు పాదం మోపి సినిమా రంగం మెలకేత్తి నేడు మహావృక్షంగా తయారైంది. సామాజిక కళలు మన ఉత్పతి సంచార కులాలవి.కళలు కష్ట జీవులవి.కళ పుట్టింది శారీరక శ్రమలు తెలియని కులాల నుండి కాదు. శ్రమ చేస్తూ ఆయాసంతో ఆలసిన శ్రమ జీవుల నోటి శబ్దాల నుండి వచ్చిందే రాగం.రాగం పుట్టింది గుడిలో బ్రహ్మ ణుల నోటి నుండి కాదు.ఆ గుళ్ళను నిర్మించడానికి అవసరమైన రాళ్ళను కొట్టే శ్రమ జీవుల నుండి.కానీ నేడు ఎక్కడ చూసినా ఏ సినిమాలో చూసినా అగుకులాలు,బ్రహ్మనులు కళాకారులుగా వుంటూ రాగాలు తిస్తూన్నారు. కళలు శ్రమ చేసే శ్రామిక జీవులు వారు శ్రమ చేసే ఉత్పత్తి స్థలాల్లో పుట్టించారు.భక్తి సమాజాన్ని ఈ ప్రపంచానికి పరిచయం చేసి దైవం పేరుతో శ్రమ జీవులను తక్కువ కులాల వారిగా గుర్తించి నాలుగైదు అగ్ర కులాలు మాత్రమే కళకారులుగా, రచయితలుగా చలమణి అవుతున్నారు.ఏ కులాలైతే హిందు సామాజిక వ్యవస్థలో అగ్ర కులాలుగా సామాజిక గౌరవం కల్గి వున్నారో వారు ఇతర కులాల కళలను సినిమా రంగం వచ్చిన తర్వాత దొంగిలించారు.ఇక అప్పటి నుండి అగ్ర కులాలు మాత్రమే కళలను ప్రదర్శించగలరనీ, అగ్ర కులాలు మాత్రమే రచించ గలరని ప్రచారం చేయడంలో అగ్ర కులాల సినిమా మనుషులు విజయం సాధించారు. నిజజీవితంలో ఎలాంటి క్యారెక్టర్ లేని సినిమా మనుషులకు గదర్ పేరిట అవార్డులను ఇవ్వటం అంటే ఈ దేశ రైతు కూలి వర్గం,ఈ దేశ శ్రామిక,కార్మిక వర్గాన్ని అవమానించినట్టే అవుతుంది.గద్దర్ కి ప్రజాకవి అని పేరు రావటం కూడా శ్రమ జీవుల కొరకు పాటలు పాడటం ద్వారానే వచ్చింది. ప్రజలపై రాజ్యం చేస్తున్న హింసకు వ్యతిరేఖంగా పాటలు పాడటం ద్వారానే గద్దర్ కి నేటి సమాజంలో ప్రజల కవి అని గుర్తింపు వచ్చిది. రైతు కూలీల తరపుణ కార్మీకుల తరపున శ్రామికుల తరపున నిలబడి రాజ్యానికి వ్యతిరేకంగా పాట పాడటం ద్వారానే గద్దరును ప్రజలు ప్రజా కళాకారునిగా గుర్తించుకున్నారు.గద్దర్ జీవితమే సాదరణ ప్రజలతో కలిసిపోవటం సాదరణ పజల జీవితం కోసం ఆరాటం పోరాటం. ఏనాడు నిజ జీవితంలో పేద ప్రజలలో సామాజిక సంబందాలు లేని వింతబుద్ధి గల్గిన సినిమా రంగం మనుషులకు గద్దర్ ఆవార్డులు ఇవటం అంటే ప్రజల కొరకు బ్రతికిన ఒక గొప్ప ప్రజా గాయకున్ని అవమానించినట్లే అవుతుంది.

## లిక్కర్ లెక్క తేలుతోందా..

**తిరుపతి :** ఏపీ లిక్కర్ కేసులో ఏం జరుగుతోంది? ఇప్పటివరకు అధికారులపై దృష్టి పెట్టిన సిట్.. ఇప్పుడు నేతలపై గురిపెట్టారా? ఈ క్రమంలో చెవిరెడ్డిని అరెస్టు చేశారా? రేపో మాపో వైసీపీ కీలక నేతలు అరెస్టు కానున్నారా? అవుననే సంకేతాలు బలంగా వినిపిస్తున్నాయి. ఏపీ లిక్కర్ కేసు కేవలం అధికారుల మాత్రమే నడిపించారని నిన్నటివరకు వార్తలు వచ్చాయి. ఇప్పుడు కీలక నేత చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి అరెస్టు కావడంతో ఆ పార్టీ నేతలు ఖంగుతిన్నారు. అసలు లిక్కర్ కేసుకు ఈయనకున్న లింకేంటని ప్రశ్నిస్తున్నారు. అసలు విషయం ఏంటంటే.. డిస్టిలరీలు, మద్యం సరఫరా కంపెనీల నుంచి తీసుకున్న నగదులో కొంత భాగాన్ని గత ఎన్నికల్లో వైసీపీ అభ్యర్థులకు చేరవేయడంలో చెవిరెడ్డి కీలక పాత్ర పోషిస్తున్నట్లు సిట్ గుర్తించింది. ఈ వ్యవహారంలో కర్త, కర్మ, క్రియ అన్నింటికి తానై వ్యవహరించారట ఆయన. ఏ క్షణమైనా సిట్ తనను అరెస్టు చేస్తుందని భావించిన ఆయన, శ్రీలంకకు పారిపోయేందుకు ప్లాన్ చేసుకున్నారు. చివరకు బెంగుళూరులో ఇమిగ్రేషన్ అధికారులు అడ్డుకోవడం, ఆ విషయాన్ని ఏపీ పోలీసులకు తెలపడం, సిట్ టీమ్ బెంగుళూరు వెళ్లి చెవిరెడ్డిని అరెస్టు చేయడం వంటి పరిణామాలు వేగంగా జరిగిపోయాయి.. అంతకుముందు ఈ కేసులో కీలకంగా ఉన్న నేతలపై లుకౌట్ నోటీసులు జారీ చేశారు. కాకపోతే ఈ విషయం మూడో కంటికి తెలియకుండా జాగ్రత్తపడ్డారు దర్యాప్తు అధికారులు.వైసీపీ హయంలో జరిగిన లిక్కర్ స్కామ్ కేసులో రాజ్ కసిరెడ్డి ప్రధాన నిందితుడిగా ఉన్నాడు. మద్యం డిస్టిలరీలు, సరఫరా కంపెనీల నుంచి కలెక్ట్ చేసిన నగదును రాజ్ కసిరెడ్డి అప్పటి చంద్రగిరి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డికి చేరవేసేవారు. చెవిరెడ్డి చెప్పడంతో ఆయన సిబ్బంది హైదరాబాదు, బెంగళూరులోని పలు ప్రాంతాలకు వెళ్లి ఆ సొమ్మును తీసుకొచ్చేవారు. ఎన్నికలకు ఆరు నెలల ముందు వరకు మొత్తం 250 నుంచి 300 కోట్ల వరకు చెవిరెడ్డి చేతికి చేరాయని సిట్ భావిస్తోంది. చెవిరెడ్డికి చేరిన సొమ్మును ఐదు జిల్లాల్లోని వైసీపీ అభ్యర్థులకు చేరవేశారు. ఆ నగదును వారు ఓటర్లకు పంపిణీ చేసి ప్రభావితం చేశారు. ఆ నగదు వ్యవహారాన్ని తరలించడం దాచడం చేసింది వెంకటేష్ నాయుడు అని' సిట్ ప్రాథమిక దర్యాప్తులో గుర్తించింది.చెవిరెడ్డి సన్నిహితుడు వెంకటేష్ నాయుడు ఏ 34, చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి ఏ 38, రెడ్డి కుమారుడు మోహిత్ రెడ్డి ఏ 39 సహా మొత్తం ఆరుగురిని నిందితులుగా చేర్చింది సిట్. ఈ మేరకు కోర్టులో మంగళవారం మెమో దాఖలు చేశారు. ఏ 35 బాలాజీ యాదవ్ చెవిరెడ్డికి ప్రధానా అనుచరుడు. గతంలో అతడు తుడాలో పనిచేశాడు. ఏ 36 నవీన్ రెడ్డి చెవిరెడ్డి వ్యక్తిగత సహాయకుడు. రాజ్ కసిరెడ్డి నుంచి సొమ్మును చెవిరెడ్డికి చేరవేయడంలో ఇతడికిలకంగా వ్యవహరించాడు. ఏ 37 గా ఉన్న హరీష్ చెవిరెడ్డి డ్రైవర్. నవీన్ తో పాటు వెళ్లి రాజ్ కసిరెడ్డి నుంచి నగదు తీసుకొచ్చాడు అని సిట్ అధికారులు తెలిపారు. చెవిరెడ్డి అరెస్టుతో ఈ కుంభకోణంలో అరెస్టయిన నిందితుల సంఖ్య తొమ్మిదికి చేరింది. రేపో మాపో మరో ఇద్దర్ని అరెస్టు చేస్తారనే ఊహాగానాలు జోరందుకున్నాయి. ఇంతకీ ఆ ఇద్దరు నేతలు ఎవరనేది ఆసక్తికరంగా మారింది. మద్యం కేసులో నుంచి తన పాత్ర బయట పడగానే చెవిరెడ్డి భాస్కరరెడ్డి మాస్టర్ ప్లాన్ చేశారు. దర్యాప్తు చేస్తున్న సిట్ అధికారులపై బురద జల్లడం, విచారణ ముందుకు వెళ్లకుండా ఆటంకం కలిగించడం చేస్తూనే ఉన్నారు. తనవద్ద గన్‌మన్‌గా పని చేసిన హెడ్‌కానిస్టేబుల్ మదన్‌రెడ్డి, కీలక అనుచరుడు బాలాజీ యాదవ్‌లతో అధికారులపై తీవ్రమైన ఆరోపణలు చేయించారు. చెవిరెడ్డి పీఏ, గన్‌మెన్, డ్రైవర్లు, ఇతరులను విచారణకు పిలవడంతో తాను ఇరుక్కుపోయానని భావించారు చెవిరెడ్డి. అధికారులకు కీలక ఆధారాలు దక్కడంతో అరెస్టు తప్పదని భావించారు చెవిరెడ్డి. చివరకు విదేశాలకు పారిపోయేందుకు స్కెచ్ వేశారు. మూడో కంటికి తెలియకుండా శ్రీలంకకు టూర్ ప్లాన్ చేశారు. చివరకు బెంగళూరు ఎయిర్‌పోర్టులో చిక్కారు. వైసీపీ మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి అరెస్టు. బెంగుళూరు ఎయిర్ పోర్టులో చెవిరెడ్డితో పాటు వెంకటేశ్ నాయుడిని అరెస్టు చేసిన సిట్ అధికారులు.

# పీఏం ఈజీపీ పథకం కింద దేశవ్యాప్తంగా 11,480 మంది లబ్ధిదారులకు కెవిఐసి రూ. 300 కోట్లకు పైగా మార్జిన్ మనీ సబ్సిడీని విడుదల




**ఖమ్మం( సూర్య ప్రతినిధి)** కెవిఐసి చైర్మన్ మనోజ్ కుమార్ న్యూఢిల్లీలోని రాజ్ ఘాట్ కార్యాలయం నుండి వర్చువల్ మోడ్ ద్వారా లబ్ధిదారులకు సబ్సిడీని విడుదల చేశారు.ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో పథకం ప్రతి గ్రామంలో ఉపాధి మరియు స్వావలంబన పునాది బలోపేతం చేసింది అని కెవిఐసి చైర్మన్ తెలియచేసారు ఖాదీ మరియు గ్రామీణ పరిశ్రమల కమిషన్ (కెవిఐసి) జూన్ 17, 2025న ప్రధానమంత్రి ఉపాధి కల్పన పథకం క్రింద దేశవ్యాప్తంగా 11,480 మంది సేవా రంగ లబ్ధిదారులకు రూ.300 కోట్ల మార్టిన్ మనీ సబ్సిడీని వర్చువల్ మోడ్ ద్వారా విడుదల చేసింది. దీనికి అనుబంధంగా ఈ చెల్లింపు రూ.906 కోట్ల ఋణం విడుదల జరిగింది. ఈ కార్యక్రమం న్యూఢిల్లీలోని రాజ్ ఘాట్ కార్యాలయంలో వర్చువల్ మోడ్ ద్వారా జరిగింది. అక్కడి నుండి కెవిఐసి చైర్మన్ మనోజ్ కుమార్ అధికారులతో కలిసి వర్చువల్ మాధ్యమం ద్వారా లబ్ధిదారుల బ్యాంకు ఖాతాలకు ఈ సబ్సిడీని విడుదల చేశారు. ఈ సందర్భంగా కెవిఐసి సిఈఓ రూప్ రాశి కేంద్ర కార్యాలయానికి చెందిన ఇతర సీనియర్ అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో స్వావలంబన మరియు అభివృద్ధి చెందిన భారతదేశం' అనే దార్శనికతను గుర్తించి, పీఏం ఈజీపీ ని అమలు చేస్తున్నట్లు చైర్మన్ మనోజ్ కుమార్ అభిప్రాయపడ్డారు.ఈ పథకం ప్రభావవంతమైన మూల స్తంభంగా మారింది. ఈ పథకం కేవలం ఆర్థిక సహాయం అందించడానికే పరిమితం కాకుండా, లక్షలాది మంది యువత, మహిళలు మరియు చేతివృత్తులవారిని స్వయం ఉపాధి మరియు వ్యవస్థాపకతతో అనుసంధానించే సామాజిక ఉద్యమంగా కూడా మారిందని ఆయన పునరుద్ఘాటించారు. ప్రతి గ్రామంలో ఉపాధి మరియు స్వావలంబనను సృష్టించడంలో ఈ పథకం పాత్ర గణనీయంగా ఉంది. దేశంలోని ఆరు జోన్లలో ఈ విడుదల కార్యక్రమంలో చురుకుగా పాలు పంచుకున్నాయి. సెంట్రల్ జోన్ క్రింద ఉత్తరప్రదేశ్ మధ్యప్రదేశ్ ఛత్తీస్గఢ్ ఉత్తరాఖండ్లలో మొత్తం 2403 ప్రాజెక్టులకు రూ. 72 కోట్ల సబ్సిడీ పంపిణీ చేయబడింది వీటికి మొత్తం రూ. 218 కోట్ల ఋణం మంజూరు చేయబడింది. తూర్పు జోన్లో బీహార్ జార?ండ్ ఒడిశా పశ్చిమ బెంగాల్ మరియు అండమాన్ నికోబార్ దీవులలోని 996 ప్రాజెక్టులకు రూ. 22 కోట్ల సబ్సిడీ పంపిణీ చేయగా, ఋణం మంజూరు దాదాపు రూ.71 కోట్లు. ఉత్తర భారతదేశం పంజాబ్ హర్యానా హిమాచల్ ప్రదేశ్ జమ్మూ కాశ్మీర్ లడఖ్ రాజస్థాన్ మరియు కేంద్రపాలిత ప్రాంతం చండీగఢ్ –మొత్తం 2713 ప్రాజెక్టులకు రూ.61 కోట్ల సబ్సిడీ మరియు రూ. 184 కోట్లు బ్యాంకు ఋణం మంజూరు అయ్యాయి. అస్సాం మణిపూర్ మేఘాలయ మిజోరం నాగాలాండ్ సిక్కిం త్రిపుర వంటి రాష్ట్రాలు సహా ఈశాన్య ప్రాంతంలోని 81 ప్రాజెక్టులకు రూ. 2 కోట్ల సబ్సిడీ లభించింది. ఆంధ్రప్రదేశ్ తెలంగాణ కర్ణాటక తమిళనాడు కేరళ పుదుచ్చేరి వంటి దక్షిణాది రాష్ట్రాలలో 4565 ప్రాజెక్టులకు రూ. 116 కోట్ల సబ్సిడీ పంపిణీ చేయగా ఈ ప్రాజెక్టులకు రూ. 343 కోట్లకు పైగా ఋణాలు మంజూరు చేయబడ్డాయి. పశ్చిమ జోన్ రాష్ట్రాలైన మహారాష్ట్ర గుజరాత్ మరియు గోవాలో మొత్తం 722 ప్రాజెక్టులకు రూ. 26 కోట్లకు పైగా సబ్సిడీ పంపిణీ చేయబడింది. దీనికి రూ.82 కోట్ల ఋణ మంజూరీ జరిగింది. ప్రధానమంత్రి ఉపాధి కల్పన పథకం ప్రారంభం నుండి 2024-25 ఆర్థిక సంవత్సరం వరకు, గ్రామీణ మరియు పట్టణ భారతదేశంలో వ్యవస్థాపకత మరియు స్వావలంబనకు మూలస్తంభంగా మారింది. ఈ పథకం క్రింద ఇప్పటివరకు మొత్తం 10,18,185 సూక్ష్మ పరిశ్రమలు ఏర్పాటు చేయబడ్డాయి, వీటికి రూ. 73,348 కోట్ల ఋణాలు భారత ప్రభుత్వం మంజూరు చేసింది. దీనికి అనుగుణంగా లబ్ధిదారులకు రూ.27,166 కోట్ల మార్జిన్ మనీ సబ్సిడీ అందించబడింది. ఇప్పటివరకు, దేశవ్యాప్తంగా 90,04,541 మందికి పైగా ఈ పథకం ద్వారా ప్రత్యక్షంగా మరియు పరోక్షంగా ఉపాధి పొందారు, ఇది దేశంలో అత్యంత ప్రభావవంతమైన స్వయం ఉపాధి పథకాలలో ఒకటిగా నిలిచింది. ఈ కార్యక్రమం స్వయం ఉపాధిని ప్రోత్సహించడమే కాకుండా, ప్రధానమంత్రి స్వావలంబన భారతదేశం అనే తీర్మానాన్ని కూడా గుర్తిస్తుంది.

## దళితులకు ఇచ్చిన భూమిని గురించి భూస్వాములకు

# దారి ఇవ్వాలన్న ప్రతిపాదనను విరమించుకోవాలి





### దళితులను కులం పేరుతో తిట్టి కాళ్లు మొక్కించుకున్న సత్తిరెడ్డిని, ఉదయరాజి రెడ్డిని అరెస్టు చేయాలి

**మోత్కూర్,( ప్రభాత సూర్య)** నక్షబాటను ఆక్రమించుకున్న అగ్రకుల భూస్వాములకు మద్దతుగా దళితులకు ఇచ్చిన ప్రభుత్వ భూమిని గుంజి దారి ఇవ్వాలని ఒత్తిడి చేస్తున్న రెవెన్యూ అధికారుల ప్రతిపాదన విరమించుకోవాలని, దళితులను నానా బూతులు తిట్టి కాళ్ళు మొక్కించుకున్న కల్కూరి సత్తిరెడ్డిని, మానసికంగా ఇబ్బందులు పెడుతున్న ఉదయ రాజిరెడ్డిని వెంటనే అరెస్టు చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి కొండమడుగు నర్సింహ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం, కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘాల ఆధ్వర్యంలో మోత్కూరు మండలం పాలడుగు గ్రామంలో దళిత కుటుంబానికి చెందిన కొంపల్లి గంగయ్య, కొంపల్లి శ్రీరాములు, కొంపల్లి స్వామి కి ఇచ్చిన ప్రభుత్వ భూమిని పరిశీలన చేయడం జరిగింది. ఈ సందర్భంగా నర్సింహ పాల్గొని మాట్లాడుతూ పాలడుగు గ్రామానికి చెందిన కొంపల్లి పోచయ్య 60, 70 సంవత్సరాలుగా సర్వే నెంబరు 81 లోని 4 ఎకరాల పైగా భూమిని కబ్జా కాస్తులో ఉంటూ, ఆ భూమిలో ఆశ్రమాన్ని ఏర్పాటు చేసుకొని జీవించారని దానిని గుర్తించిన ప్రభుత్వము పోషయ్యకు 1996లో 2 ఎకరాల 32 గుంటల భూమికి పట్టా సర్టిఫికెట్లు ఇచ్చి పాస్ బుక్కులు కూడా ఇచ్చారని అన్నారు. పోచయ్యకు సంబంధించిన ముగ్గురు కుమారులైన శ్రీరాములు, గంగయ్య, స్వామిలకు సమానంగా పంపిణీ చేయగా ఆ భూమిని వాళ్లు సేద్యానికి పనికొచ్చే భూమిని సేద్యం చేసుకుంటు మిగతా భూమిలో తమ పశువులను మేపుకుంటున్నారని అన్నారు. భూమి పక్కన ఉన్న లోకసాని ఉదయరాజు రెడ్డి, కల్కూరి సత్తిరెడ్డిలకు ఈ భూమిని ఆక్రమించుకోవాలనే వక్రబుద్ధితో నక్షబాటను వదిలి దళితులకు ఇచ్చిన భూమి నుండి దారి కావాలని గత సంవత్సరము నుండి నానా ఇబ్బందులు పెడుతున్నారని, కులం పేరుతో అవమానిస్తున్నారని నర్సింహ ఆవేదన వెలిబుచ్చారు. ఇబ్బందులు పెడుతున్న భూస్వాములను నుండి రక్షణ కావాలని మా భూముని కాపాడాలని జిల్లా స్థాయి నుండి మండల స్థాయి అధికారులకు కొంపల్లి గంగయ్య పలుమార్లు దరఖాస్తు పెట్టుకొని తన బాధను చెప్పుకుంటే దళితుడైన గంగయ్య కు సహకరించకపోగా మోత్కూరు మండల డిప్యూటీ తహశీల్దార్, ఆర్.ఐ లు కొంపెల్లి గంగయ్య కుటుంబాన్ని బెదిరిస్తూ బాట ఇవ్వాలని ఇబ్బందులు పెట్టడం ఎట్లా కరెక్టని ప్రశ్నించారు. సత్తిరెడ్డి గంగయ్య భూమిలో జెసిపి తెచ్చి తొవ్వుతావుంటే వద్దని గంగయ్య అన్న కొంపల్లి శ్రీరాములు కాళ్లు మొక్కిన కనికరించకపోగా నానా బూతులు కులం పేరుతో తిట్టి ఇబ్బందులు పెట్టిన సత్తిరెడ్డి పై ఇప్పటికైనా చట్టపరమైన చర్య తీసుకోవాలని నర్సింహ డిమాండ్ చేశారు. తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బొల్లు యాదగిరి, కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా అధ్యక్షులు దుబ్బ లింగం మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చి 77 సంవత్సరాలు పూర్తయిన నేటికీ దళితులకు రక్షణ లేదని ఆవేదన వెలిబుచ్చారు. చట్టాలు కాపాడవలసిన అధికారులు కూడా అగ్రకుల భూసాములకే వంత పాడుతున్నారని ఆవేదన వెలిబుచ్చారు. సెంటు భూమి లేక ప్రభుత్వ భూమి ఆధారంగా బతుకుతున్న గంగయ్య కుటుంబానికి అండగా ఉండవలసిన అధికారులు భూస్వాముల పక్షాన ఉంటే ఎట్లని అన్నారు. ఇప్పటికైనా గతంలో దత్తప్పగూడెం నుండి పొలాలకు వెళ్లడానికి ఉన్న పాత నక్షబాటను పునరుద్ధరించాలని, దళితుల భూములను తీసుకోవాలని చూస్తున్న అధికారుల ప్రతిపాదనను విరమించుకోవాలని లేకపోతే ఈ నెల 20న దళితులను సమీకరించి మోత్కూరు మండల తహశీల్దార్ కార్యాలయం ముట్టడి చేస్తామని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మాటూరి బాలరాజు, చేనేత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గుండు వెంకట్ నర్సు, వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షులు పట్టీల చంద్రయ్య, రైత్సంగం మండల కార్యదర్శి దడిపల్లి ప్రభాకర్, చేనేత సంఘం జిల్లా నాయకులు గుంటోజి శేఖర్, బీఎస్పీ జిల్లా నాయకులు కొంగరి బాలరాజు, బాధితులు కొంపల్లి గంగయ్య, శ్రీరాములు, స్వామి, ముత్తమ్మ, గ్రామ ప్రజలు ముత్తయ్య బుచ్చయ్య స్వామి అంజయ్య ప్రవీణ్, యాదగిరి, ఎడ్ల నరేష్ , గంటపాక రాం మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## జగన్ చేతికి కొత్త రింగ్...

**ఒంగోలు :** జగన్ చేతికి రింగ్ ఎప్పుడైనా చూశారా. అది బంగారపు ఉంగరం కాదు, ఒక స్మార్ట్ రింగ్. ఆగండాగండి ఈ రింగ్ ఇదివరకు ఎవరైనా పెట్టుకోవడం చూశారా..? చూసే ఉంటార్లెండి పెట్టుకోవడమే కాదు, దాని వల్ల ఉపయోగాలను కూడా సీఎం చంద్రబాబు ఓ సందర్భంలో వివరించారు. సరిగ్గా అలాంటి రింగ్ నే ఇప్పుడు జగన్ పెట్టుకున్నారు. అయితే ఏంటి అంటారా..? అదే ఇప్పుడు సోషల్ మీడియాలో హాట్ టాపిక్ గా మారింది. దారుణమైన ఓటమి తర్వాత రక్తపోటు పెరిగిపోయి, ప్రతిపక్ష హోదా కూడా లేదని కలవరపడుతూ నిద్ర మధ్యలో లేస్తూ వణికిపోతున్నాడని డాక్టర్కి చెప్తే, ష్ట్రవజీశ్రీబిష్ట్ర బితీజీఇ౯ని చెయ్యాలి బఎజీతీబి తీతినిణ పెట్టుకున్నారు. చంద్రబాబు రింగ్ స్పెషాలిటీ ఏంటి..? చంద్రబాబు చేతికి ఓ రింగ్ ఉంటుంది. కచ్చితంగా చెప్పాలంటే అది హెల్త్ మానిటర్ ఎక్విప్మెంట్. రింగ్ లాగా వేలికి పెట్టుకుంటారు. మైక్రో చిప్ సాయంతో ఇది పని చేస్తుంది. ఈ చిప్ ద్వారా ఆ రింగ్ పెట్టుకున్న వ్యక్తి రోజుకి ఎన్ని అడుగులు నడిచారు. గుండె వేగం ఎంత, బీపీ ఎంత ఉంది, ఎన్నిగంటలు పనిచేశారు, ఎన్నిగంటలు రెస్ట్ తీసుకున్నారు.. అనే విషయాలను తెలుసుకోచ్చు. చిప్ లో నిక్షిప్తం అయిన సమాచారం అంతా వెంటనే దానికి అనుసంధానమైన కంప్యూటర్ లో స్టోర్ అవుతుంది. ఒకరకంగా ఇప్పుడు కొన్ని స్మార్ట్ వాచ్ లు చేసే పని ఈ రింగ్ చేస్తుందనమాట. అయితే వాచ్ కంటే ఇది మరింత అడ్వాన్స్ డ్ టెక్నాలజీతో ఉంటుంది. ఈ చిప్ ద్వారా తీసుకున్న డేటాను బట్టి ఎప్పటికప్పుడు వైద్యులు చంద్రబాబుకి ఆరోగ్యానికి సంబంధించిన సలహాలు ఇస్తారు. ఆరోగ్యం విషయంలో తాను చేసే తప్పిదాలను సరి చేసుకోవడానికే ఈ రింగ్ పెట్టుకున్నానంటూ గతంలో చంద్రబాబు ప్రజలకే వివరించారు. కార్యకర్తలు కూడా ఆరోగ్యం విషయంలో జాగ్రత్తగా ఉండాలని సలహా ఇచ్చారు. టెక్నాలజీ.. పరిపాలనలో నూతన టెక్నాలజీని ప్రవేశ పెట్టే నాయకుడిగా చంద్రబాబుకి పేరుంది. అది కేవలం పాలనకే కాదు, తన వ్యక్తిగత విషయాలలో కూడా ఆయన టెక్నాలజీని పూర్తి స్థాయిలో ఉపయోగించుకుంటారు. అందుకే హెల్త్ మానిటర్ రింగ్ పెట్టుకున్నారు. ఇప్పుడు జగన్ కూడా అదే టెక్నాలజీ ఫాలో అవుతున్నట్టు తెలుస్తోంది. ఇటీవల జగన్ పర్యటనల్లో ఆయన చేతికి ఇలాంటి రింగ్ కనిపించింది. అయితే పార్టీ అధికారికంగా దీనిపై ఎలాంటి ప్రకటన ఇవ్వలేదు,

# కాంగ్రెస్ పాలనలో మెడికల్ కళాశాలల భవిష్యత్ గందరగోళం

**పాలన వదిలేసి ప్రతీకార చర్యలతోనే ఈ దుస్థితి.**
**ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం కళ్ళు తెరవాలి.**
**జిల్లా పరిషత్ తొలి చైర్ పర్సన్ దావ వసంత**



**జగిత్యాల :** జగిత్యాల మెడికల్ కాలేజీలో మౌలిక వసతులు లేక జాతీయ వైద్య మండలి నోటీసులు జారీ చేయాదంతోనే రాష్ట్రంలోని మెడికల్ కళాశాల ల పరిస్థితి గందరగోళంగా మారిందని తాజా మాజీ జడ్పి చైర్మన్ దావ వసంత అన్నారు. జగిత్యాల జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో బుధవారం నిర్వహించిన విలేఖరుల సమావేశంలో మాజీ జడ్పీ చైర్పర్సన్ దావ వసంత సురేష్ మాట్లాడారు. ఈ సందర్భంగా వసంత మాట్లాడుతూబిఆర్ఎస్ ప్రభుత్వం ఎంతో ముందు చూపుతో ప్రారంభించిన ప్రభుత్వం మెడికల్ కాలేజీల భవితవ్యం రేవంత్ రెడ్డి పాలనలో ప్రశ్నార్థకంగా మారిందనీ అన్నారు. జగిత్యాల జిల్లా మెడికల్ కాలేజ్ కు నోటీసులు రావడం సిగ్గుచేటు అని అన్నారు. జగిత్యాల జిల్లా మెడికల్ కాలేజీ తో పాటు 26 మెడికల్ కాలేజీల్లో నిబంధనలకు అనుగుణంగా సౌకర్యాలు వసతులు లేకపోవడంపై ఈ నెల 18 న ఎన్. ఎమ్. సి ముందు ప్రత్యక్షంగా హాజరుకావాలని హెల్త్ సెక్రటరీ, డీఎంఈ కి నోటీసులు ఇవ్వడం ఈ కాంగ్రెస్ ప్రభుత్వం చేతగానితనానికి నిదర్శనం అని అన్నారు. 2014లో స్వరాష్ట్రం ఏర్పడ్డ నాటికి తెలంగాణలో ఐదు ప్రభుత్వ ,15 ప్రైవేట్ మెడికల్ కాలేజీలు వాటిలో 2850 ఎంబిబిఎస్ సీట్లు మాత్రమే ఉండేవి అని అన్నారు తెలంగాణ ఏర్పాటు అనంతరం తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ఒక్కో జిల్లాకు ఒక్క మెడికల్ కాలేజీ ఏర్పాటు చేయడంతో 2023 అక్టోబర్ నాటికి మొత్తం కళాశాలల సంఖ్య 56 సీట్ల సంఖ్య 8340 కి చేరింది అప్పటికి కెసిఆర్ ప్రభుత్వం మరో 8 మెడికల్ కాలేజ్లు మంజూరు చేయడంతో మొత్తం సీట్ల సంఖ్య 9140 కి చేరిందన్నారు. కానీ కెసిఆర్ సంకల్పానికి ఈ కాంగ్రెస్ ప్రభుత్వం తూట్లు పోడుస్తుందని అన్నారు. వైద్య కళాశాలలో కనీసం వసతులు కల్పించలేని దుస్థితిలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఉందని అన్నారు.కెసిఆర్ నాయకత్వంలో మొదటి జగిత్యాల మెడికల్ కాలేజ్‌కు పెర్మిషన్ వచ్చింది ఇవాళ కనీసం కనీస అవసరాలు లేని దుస్థితి ఈ కాంగ్రెస్ ప్రభుత్వం లోఎందుకు వచ్చింది ఇప్పుడు ఉన్న నాయకులు ఎందుకు నోరు మెదపడం లేదు అని ప్రశ్నించారు. అప్పట్లో జగిత్యాల జిల్లాకు మెడికల్ కాలేజీ వస్తదా అని అన్న నాయకులు కేసీఆర్ సారధ్యంలో కల్వకుంట్ల కవితక్క కృషి తో జగిత్యాల జిల్లాకు మెడికల్ కాలేజీనీ సాధించుకున్నామని ఈ సందర్భంగా గుర్తు చేశారు. అప్పటి వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హరీష్ రావు హయాంలో మెడికల్ కాలేజీకు అన్ని అనుమతులు సాధించుకున్నామని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి 18 నెలలైనా కూడా కేసీఆర్ గారిని విమర్శిస్తూనే ఉన్నారు కానీ పాలన మీద దృష్టి సాదించడం లేదని అన్నారు. రేవంత్ రెడ్డి పాలనను గాలికి వదిలేసి ప్రతికార రాజకీయాలు చేస్తున్నారని ఇప్పటికైనా కళ్ళు తెరిచి జగిత్యాల జిల్లా మెడికల్ కాలేజీకి కావలసిన నిధులు విడుదల చేసి, మౌలిక సదుపాయాలు కల్పించి ఎన్. ఎమ్. సి నిబంధనలకు అనుగుణంగా అన్ని సౌకర్యాలు కల్పించి విద్యార్థి జీవితాలను నిలబెట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాక్స్ చైర్మన్ మహిపాల్ రెడ్డి, మాజీ జడ్పీటీసీ మహేష్, మాజీ కౌన్సిలర్ దేవేందర్ నాయక్, సీనియర్ నాయకులు వెంకటేశ్వ ర్ రావు, రిజ్వాన్, అనురాధ, బాలే చందు పాల్గొన్నారు.

# కష్టపడి పనిచేసే వారికే పదవులు

**సామాజిక న్యాయం ప్రకారమే పోస్టులు**
**స్థానిక సంస్థ ఎన్నికల్లో సత్తా చాటాలని పిలుపు**
**ఏఐసీసీ ఓబిసి సెల్ కన్వీనర్ కత్తి వెంకటస్వామి**
**పార్టీ పదవుల కోసం దరఖాస్తుల స్వీకరణ**



**కోరుట్ల :** కాంగ్రెస్ పార్టీ కష్టపడి పనిచేసే ప్రతి కార్యకర్తకు గుర్తింపు ఉంటుందని, వాళ్లకే పదవులు వస్తాయని ఏఐసీసీ ఓబిసి సెల్ కన్వీనర్ కత్తి వెంకటస్వామి ఆన్నారు. బుధవారం కోరుట్ల పట్టణంలోని సినారే కళాభవన్ లో కోరుట్ల నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా నియోజకవర్గంలోని వివిధ మండలాలు పట్టణాల ను గ్రామాలకు చెందిన కాంగ్రెస్ పార్టీ వివిధ పదవుల దరఖాస్తు స్వీకరణ కార్యక్రమం చేపట్టారు.. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అఖిల భారత కాంగ్రెస్ కమిటీ ఓబిసి సెల్ కన్వీనర్ కత్తి వెంకటస్వామి, ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ కార్యదర్శి జగిత్యాల జిల్లా కో ఆర్డినేటర్ డాక్టర్ అంజన్ కుమార్, కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు లు విచ్చేశారు..ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్టీ కోసం పని చేసిన కార్యకర్తలకు పార్టీలో సముచిత స్థానం కల్పిస్తామని కావున పదవులు ఆశించే ప్రతి ఒక్కరూ కాంగ్రెస్ పార్టీ చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ గెలుపే లక్ష్యంగా కృషి చేయాలని కోరారు.. పార్టీ అధికారంలో ఉన్న లేకపోయినా పార్టీ కోసం కష్ట పడి పని చేసిన వారికి పార్టీలో తప్పకుండా గుర్తింపు ఉంటుందన్నారు.. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొమిరెడ్డి కరంచంద్, కొమిరెడ్డి విజయ్ ఆజాద్, జిల్లా మైనారిటీ ఉపాధ్యక్షుడు ఎండి వసీం,పట్టణ అధ్యక్షులు తిరుమల గంగాధర్, మండల అధ్యక్షులు కొంతం రాజాం, నాయకులు నాయిమ్, మాజీ కౌన్సిలర్లు,కాంగ్రెస్ పార్టీ గ్రామాల పట్టణాల, మండల వివిధ హోదాల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# కవితక్కకు మళ్లీ కోపం వచ్చింది



**హైదరాబాద్ :** బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత కాంగ్రెస్ ప్రభుత్వంపై మరోసారి తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. బీసీ రిజర్వేషన్ల అంశం కొలిక్కి రాకుండానే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని చూస్తే చూస్తూ ఊరుకోబోమని ఆమె హెచ్చరించారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించిన తర్వాతే పంచాయతీ ఎన్నికలకు వెళ్లాలని, లేనిపక్షంలో ఎన్నికలను అడ్డుకుంటామని స్పష్టం చేశారు.ప్రభుత్వం బీసీ రిజర్వేషన్ల విషయంలో స్పష్టమైన హామీ ఇవ్వాలని కవిత డిమాండ్ చేశారు. "ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బీసీ రిజర్వేషన్లకు అనుమతి తీసుకువస్తేనే నామినేషన్లు వేయనిస్తాం. లేదంటే ప్రతి వార్డులో వందల సంఖ్యలో నామినేషన్లు వేసి ఎన్నికల ప్రక్రియను నిలుపుదల చేస్తాం" అని కవిత అన్నారు. బీసీ రిజర్వేషన్ బిల్లును అసెంబ్లీ, మండలిలో ఆమోదించి కేంద్ర ప్రభుత్వానికి పంపామని, పార్లమెంటులో ఈ బిల్లును కేంద్రం ఆమోదించకపోతే దేశవ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేపడతామని ఆమె తెలిపారు. "జులై రెండో వారం వరకు కేంద్రానికి గడువు ఇస్తున్నాం. ఆలోపు అనుమతి రాకపోతే జులై 17 నుంచి రైలు రోకోలు నిర్వహిస్తాం" అని కవిత హెచ్చరించారు.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్మించ తలపెట్టిన గోదావరి-బనకచర్ల అనుసంధాన ప్రాజెక్టు, బొల్లాపల్లి రిజర్వాయర్ ప్రాజెక్టులను తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తక్షణమే అడ్డుకోవాలని కవిత డిమాండ్ చేశారు. ఈ ప్రాజెక్టుల వల్ల తెలంగాణ ప్రయోజనాలకు నష్టం వాటిల్లుతుందని ఆమె ఆందోళన వ్యక్తం చేశారు.కేంద్ర ప్రభుత్వం చేపట్టిన "ఆపరేషన్ కగార్" పైన కూడా ఎమ్మెల్సీ కవిత స్పందించారు. ఈ ఆపరేషన్‌ను తక్షణమే నిలిపివేసి, మావోయిస్టులతో శాంతియుత చర్చలు జరపాలని ఆమె కేంద్ర ప్రభుత్వానికి సూచించారు. ఎన్‌కౌంటర్లు అమానవీయ చర్యలని, ఈ ఆపరేషన్‌ను తమ పార్టీతో పాటు తెలంగాణ ప్రజలు, అన్ని రాజకీయ పార్టీలు మొదటి నుంచి తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయని కవిత పేర్కొన్నారు. మావోయిస్టు సమస్యకు చర్చలే పరిష్కారమని ఆమె అభిప్రాయపడ్డారు.

## ఔట్డోర్ అడ్వర్టైజింగ్‌పై ప్రభుత్వం సమగ్ర ప్రకటనల విధానం ప్రకటించాలి

**హైదరాబాద్ :** ప్రస్తుత పరిస్థితుల్లో ఔట్డోర్ అడ్వర్టైజింగ్ పరిశ్రమ ఎదుర్కొంటున్న సమస్యలకు పరిష్కారించాలని,, తెలంగాణలో సమగ్ర ప్రకటనల విధానం ప్రకటించాలని ఔట్డోర్ మీడియా ఓనర్స్ అసోసియేషన్ (అడ్వర్టైజింగ్ పరిశ్రమ) తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమండ్ చేసింది. బుదవారం హైదరాబాద్ లో ఏర్పతుచిసిన మీడియా సమావేశం లో అసోసియేషన్ ప్రతినిధులు మాట్లాడుతూ మాకు సమగ్ర ప్రకటనల విధానం కావాలని, అన్ని రకాల ఏజెన్సీలను సమానంగా పరిగణిం చేలా పాలసీ ఉండాలని కోరారు. హోర్డింగ్ల పరిమాణం, ఎత్తుపై పరిమితులు.జనాభా వారీగా పన్ను వసూలు.అన్ని టెండర్లు పారదర్శకతతో, బహిర్గతంగా ఉండాలని కోరారు.. 5 సంవత్సరాల కాలానికి అనుమతులు ఇవ్వాలి ఏజెన్సీలకు వ్యాపార రుణాలు అందించాలిని, అన్ని ఏజెన్సీలకు సమాన అవకాశాలను కల్పించాలని విజ్ఞప్తి చేసారు. జీహెచ్ఎంసీ పరిధిలో రికార్డుల ప్రకారం మొత్తం 2,400 హోర్డింగులు ఉన్నాయి. ఈ హోర్డింగ్లపై ప్రకటనల ద్వారా జీహెచ్ఎంసీకి ఏడాదికి రూ.30 కోట్ల ఆదాయం సమకూరేది. ప్రకటనల పన్నులు కాకుండా, హెచ్ఎండీఏ, వాటర్ వర్క్స్, పోలీస్ డిపార్ట్మెంట్ వంటి ప్రభుత్వ విభాగాలు మా వంటి ప్రకటనల ఏజెన్సీలకు హోర్డింగ్ ఏర్పాటుకు ప్రోపర్టీని లీజుకు ఇవ్వడం ద్వారా జీహెచ్ఎంసీ అదనంగా మరో రూ.10 కోట్ల ఆదాయాన్ని ఆర్జించేది. 2005 తర్వాత జీహెచ్ఎంసీ పరిధులు విస్తరించాయి. కానీ, విస్తరించిన ప్రాంతాలలో కొత్త హోర్డింగ్ల ఏర్పాటుకు అనుమతులు జారీ చేయలేదు. జీహెచ్ఎంసీ (ఓఆర్ఆర్) వరకు విస్తరించిన పరిధుల వరకు అనుమతులు ఇచ్చి ఉంటే ఇప్పటికి ఇంచుమించుగా 10,000 హోర్డింగ్లు అందుబాటులో ఉండాలి. వీటి ద్వారా తెలంగాణ ప్రభుత్వానికి ప్రకటనల పన్ను ఆదాయం సుమారు రూ.250 కోట్ల నుంచి రూ.300 కోట్ల వరకు రాబడి ఉండేది.జీహెచ్ఎంసీ పరిధిలో 2020కి ముందు రిజిస్టర్ అయిన అడ్వర్టైజింగ్ ఏజన్సీల సంఖ్య 209గా ఉండగా, రిజిస్టర్ కాని ఏజెన్సీలు 200 వరకు ఉన్నాయి. గత ప్రభుత్వం 2020 ఏప్రిల్ 20న జీవో నంబర్ 68 తీసుకురావడంతో జీహెచ్ఎంసీ పరిధుల్లోని అన్ని హోర్డింగ్లను తొలగించారు. ఫలితంగా హోర్డింగ్ ప్రకటన ఆదాయం సున్నాకు పడిపోయింది. పర్యావసానంగా 209 రిజిస్టర్డ్, 200 రిజిస్టర్డ్ కాని ఏజెన్సీలకు ఉపాధి లేకుండాపోయింది.ఏజెన్సీలు దివాలా తీయాల్సి వచ్చిందని వారు ఆవేదన వ్యక్తం చేసారు.జీవో నంబర్ 68 జారీ చేసిన తర్వాత, హోర్డింగ్స్ మినహా ఇతర మాధ్యమాల ద్వారా జీహెచ్ఎంసీ సుమారుగా రూ.8-10 కోట్ల (బస్ షెల్టర్లు, మెట్రో మీడియా, పాదాచార వంతెనలు (పోబ్స్ ), గొడుగులు) ఆదాయం మాత్రమే పొందింది. అయితే, కొన్ని చట్టపరమైన సమస్యల కారణంగా ఈ రాబడిని కూడా జీహెచ్ఎంసీ ప్రస్తుతం కోల్పోతోందని వారు తెలిపారు.

## భూ సమస్యల పై వచ్చిన ప్రతి దరఖాస్తు పరిష్కారానికి కృషి



**జగిత్యాల :** రెవెన్యూ సదస్సుల్లో భూ సమస్యల పై వచ్చిన ప్రతి దరఖాస్తు పరిష్కారానికి కృషి చేయాలని జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ అన్నారు.శుక్రవారం మేడిపల్లి మండలంలోని కట్లకుంట గ్రామంలో నిర్వహించిన రెవెన్యూ సదస్సులను కలెక్టర్ పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ మాట్లాడుతూ రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన దరఖాస్తులను త్వరగా ఫీల్డ్ విచారణ పూర్తి చేసే పరిష్కరించాలని అన్నారు. వచ్చిన దరఖాస్తులలో విచారణ పూర్తయిన వాటిని వెంటనే ఆన్ లైన్ లో నమోదు చేయాలని అన్నారు.రెవెన్యూ సదస్సులలో వచ్చిన ప్రతి దరఖాస్తుకు వాటి పూర్తి వివరాలు తీసుకోవాలని, భూ భారతి చట్ట ప్రకారం వాటి పరిష్కారానికి పకడ్బందీ చర్యలు చేపట్టాలని అన్నారు.ఆంతకుముందు మేడిపల్లి మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలను జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ పరిశీలించారు.ఈ సంధర్భంగా పదవ తరగతి విద్యార్థులు ఉపాధ్యాయులతో మాట్లాడారు పాఠ్యాంశం బోధన (ఐఎఫ్పీ) ఇంటర్ యాక్ట్ ప్లాంట్ ప్యానల్ ద్వారా విద్యార్థులకు బోధించేటప్పుడు తరగతి గదిలో విద్యార్థులతో కూర్చొని జిల్లా కలెక్టర్ విద్యా బోధన ను గమనించారు .పాఠశాల విషయాల గురించి విద్యార్థులను, ఉపాధ్యాయులకు అడిగి తెలుసుకున్నారు.వంటగది సామాగ్రి పప్పు దినుసులు వంట నూనె సంబంధించినవి నాణ్యత పరిమాణాలతో ఉండాలని, పిల్లలకు మంచి భోజనం అందించాలి సూచించారు.. పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని నీరు నిలువ ఉండకుండా చూడాలని ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉండేలా చూడాలని పాఠశాల ఉపాధ్యాయులకు జిల్లా కలెక్టర్ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో డిఈవో రామ్, కోరుట్ల ఆర్డీవో జివాకర్ రెడ్డి,తహసిల్దార్ మునీందర్,ఎంపీడీవో పద్మావతి,సంబంధిత అధికారులు, రైతులు,ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## కళ్యాణ లక్ష్మి, షాధి ముబారక్ సీఎంఆర్ చెక్కులు పంపిణీ



**కోరుట్ల :** పట్టణంలోని కల్లూర్ రోడ్డు లో గల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బుధవారం పట్టణ, మండలానికి సంబంధించిన 1 కోటి 7 లక్షల 12 వేల 412 రూపాయల విలువ గల 107 కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కలను ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్, స్థానిక నాయకులతో కలిసి లబ్ధిదారులకు అందజేశారు.. అలాగే పట్టణ, మండలానికి చెందిన 10 లక్షల 54 వేల రూపాయల విలువగల 37 ముఖ్యమంత్రి సహా నిధి చెక్కులను ఎమ్మెల్యే లబ్ధిదారులకు అందజేశారు..అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నోటి దురద అరాచకాల వల్ల రాష్ట్రంలో ఆదాయం తగ్గిందన్నారు.. 2014 ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన నాడు నెలకు 4వేల కోట్ల ఉన్న ఆదాయాన్ని భారత రాష్ట్ర సమితి పార్టీ అట్టి ఆదాయాన్ని 18 వేల కోట్లకు వచ్చిందని మళ్లీ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో ఆదాయం తగ్గిందని గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలను పూర్తి స్థాయిలో అమలు చేయలేకపోతున్నారన్నారు. కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న పథకాలన్నీ మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రవేశ పెట్టినవేమన్నారు.. కానీ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన ఏ ఒక్క హామీని కూడా నెరవేర్చకపోవడం చాలా బాధాకం మన్నారు.. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు దారిశెట్టి రాజేష్, జిల్లా రైతు సమన్వయ సమితి మాజీ అధ్యక్షులు చీటీ వెంకట్రావు, నాయకులు ఫహీం,హాఫీజ్, భాస్కర్ రెడ్డి, ఖయ్యుం, అంజయ్య, సందయ్య, నాయకులు, కార్యకర్తలు, కళ్యాణ్ లక్ష్మి, షాదీ ముబారక్, ముఖ్యమంత్రి సహాయనిది లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు

## నీతి వ్యాఖ్యలు వల్లిస్తున్న కేటీఆర్.. తిట్టుకుంటున్న ముసలివాళ్ళు

**ఫిషరీష్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టు సాయి కుమ్నార్**

**హైదరాబాద్ :** నీతి వ్యాఖ్యలు వల్లిస్తున్న కేటీఆర్ ను చూసి భార్య భర్తల ఫోన్లు ఎలా వింటాడని కేటీఆర్ ను 65 ఏండ్ల ముసలివాళ్ళు తిడుతున్నారని ఫిషరీష్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టు సాయి కుమార్ విమర్శించారు. బుదవారం గాంధీ భవన్ లో మీడియా సమావేశం లో మాట్లాడుతూ తెలంగాణ ప్రజల పరువు బజారున పడేసినందుకు కల్వకుంట్ల కుటుం బానికి నోటీసులు ఇవ్వాలని డిమాండ్ చేవ్సారు.కేటీఆర్ నోరు తెరిస్తే అబద్దమే మాట్లాడుతా డని,బీఆర్ఎస్ పార్టీ అనేది గతంరేవంత్ రెడ్డి అరగంట బీఆర్ఎస్ గురించి ఆలోచిస్తే ఆ పార్టీలో నలుగురు తప్పా ఎవరూ ఉండరన్నారు.కేటీఆర్ కి ఇంగ్లీష్ ఫుల్... సబ్జెక్టు నిల్ కల్వకుంట్ల కుటుంబం రేవంత్ పేరును కోటి సార్లు పలికి ఉంటారు కల్వకుంట్ల కుటుంబం కల్వ కుట్రల కుటుంబం కేటీఆర్ చీప్‌గా చిల్లరగా మాట్లాడుతాని ఎద్దేవా చేసారు.


## నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకొని ఎదగాలి

**జగిత్యాల :** విద్యార్థులు మారుతున్న కాలానికి అనుగుణంగా నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని అందుపుచ్చుకొని జీవితంలో ఉన్నత స్థానం సాధించాలని ఆర్ఎస్ఎస్ జిల్లా సంఘచాలక్, ఐఎంఏ ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఆకుతోట శ్రీనివాసరెడ్డి అన్నారు. వాల్మీకి ఆవాసం సేవా భారతి ద్వారా నిర్వహిస్తున్న ఉచిత కంప్యూటర్ శిక్షణ కేంద్రంలో రెండవ బ్యాచ్ శిక్షణ కార్యక్రమాన్ని బుధవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా యశస్వి ఎంటర్ప్రైజెస్ అధినేత కోటగిరి శ్రీనివాస్, మాజీ కౌన్సిలర్ రంగు గోపాల్ హాజరుకాగా ప్రధాన వక్తగా డాక్టర్ ఆకుతోట శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఆర్ఎస్ఎస్ సేవా విభాగం సేవా భారతి ద్వారా దేశవ్యాప్తంగా 1,70,000 సేవా కార్యక్రమాలు జరుగుతున్నాయని తెలిపారు. వాల్మీకి ఆవాసం ద్వారా ఉచిత ట్యూషన్ సెంటర్లు, బాల సంస్కార కేంద్రాలు, కుట్టు శిక్షణ కేంద్రం తో పాటు ఉచిత కంప్యూటర్ శిక్షణను అందించడం జరుగుతుందన్నారు. ప్రతి ఒక్కరికి ఉద్యోగాలు కల్పించడం ఏ ప్రభుత్వం వల్ల కూడా సాధ్యం కాదని యువత తమ నైపుణ్యాలను పెంచుకొని స్వయం ఉపాధి కోసం ప్రయత్నించాలన్నారు.

# కన్నప్పతో ఎంట్రీ... జీవితంలో మరిచిపోలేని జ్ఞాపకం!




మంచు విష్ణు డ్రీమ్ ప్రాజెక్ట్‌గా వస్తోన్న చిత్రం కన్నప్ప. ఈ సినిమాకు ముకేశ్ కుమార్ సింగ్ దర్శకత్వం వహించారు. ఇప్పటికే షూటింగ్ పూర్తి చేసుకున్న కన్నప్ప జూన్ 27న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో సందడి చేయనుంది. ఇప్పటికే ట్రైలర్ రిలీజ్ కాగా.. ఆడియన్స్‌లో అంచనాలు ఒక్కసారిగా పెరిగిపోయాయి. రిలీజ్ తేదీ దగ్గర పడడంతో మేకర్స్ ప్రమోషన్స్ ప్రారంభించారు. తాజాగా మంచు విష్ణు తన కుమారుడి వీడియోను సోషల్ మీడియా వేదికగా పంచుకున్నారు. తన కుమారుడు అవ్రామ్ కన్నప్ప మూవీతో అరంగేట్రం చేయడం సంతోషంగా ఉందంటూ మంచు విష్ణు సోషల్ మీడియా వేదికగా ఆనందం వ్యక్తం చేశారు. తను సెట్‌లోకి రావడం, మాటలు చెప్పడం, ఈ డ్రీమ్ ప్రాజెక్ట్‌లో నటించడం నా జీవితంలో అత్యంత భావోద్వేగ క్షణాల్లో ఒకటని తెలిపారు. ఒక తండ్రిగా నేను ఒకప్పుడు కలలు కన్న అదే ఆకాశం కింద మన బిడ్డ ప్రకాశించడం చూస్తే అంతకు మించింది ఏదీ ఉండదు..ఇది కేవలం అరంగేట్రం కాదు. ఇది జీవితాంతం గుర్తుండిపోయే జ్ఞాపకమని తన పోస్ట్‌లో రాసుకొచ్చారు. మీరు ఎల్లప్పుడూ నాకు ఇచ్చిన అదే ప్రేమ, ఆశీర్వాదాలతో మీరందరూ నా కుమారుడిపై కూడా చూపిస్తారని నేను ఆశిస్తున్నా.. అవ్రామ్ ప్రయాణం ప్రారంభం.. అది కన్నప్పతో మొదలు కావడం చాలా సంతోషంగా ఉందంటూ మంచు విష్ణు సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. కాగా.. కన్నప్పలో రెబల్ స్టార్ ప్రభాస్ కూడా నటించారు. ట్వంటీ ఫోర్ ఫ్రేమ్స్ ఫ్యాక్టరీ, అవా ఎంటర్టైన్మెంట్ బ్యానర్లపై మోహన్ బాబు నిర్మించారు. ఈ సినిమాలో మోహన్ బాబు, మోహన్ లాల్, అక్షయ్ కుమార్, శరత్ కుమార్, కాజల్ అగర్వాల్ లాంటి అగ్రతారలు నటించారు. వీరితో పాటు అర్పిత్ రాంకా, బ్రహ్మానందం, సప్తగిరి, ముఖేష్ రిషి, మధుబాల, ఐశ్వర్య భాస్కరన్, బ్రహ్మాజీ, దేవరాజ్, రఘు బాబు, శివ బాలాజీ కీలక పాత్రల్లో మెప్పించారు. కాగా.. ఈ సినిమాను ఇటీవలే సూపర్ స్టార్ రజినీకాంత్ వీక్షించారు. అద్భుతంగా ఉందంటూ కొనియాడారు.




# 'హరిహర వీరమల్లు'కి పోటీగా వస్తున్న విజయ్ 'కింగ్‌డమ్'.!

రౌడీ హీరో విజయ్ దేవరకొండ కథానాయకుడిగా వస్తున్న తాజా చిత్రం కింగ్‌డమ్. ఈ సినిమాకు గౌతమ్ తిన్ననూరి దర్శకత్వం వహిస్తుండగా.. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై నాగవంశీ నిర్మిస్తున్నాడు. గత నెల మే 30న విడుదల కావాల్సి ఉన్న ఈ చిత్రం పలు కారణాల వలన వాయిదా పడుతూ వస్తున్న విషయం తెలిసిందే. ఫస్ట్ టైం పవన్ కళ్యాణ్ హరిహర వీరమల్లు వస్తుదంటూ పోస్ట్ పోన్ చేసుకున్నారు మేకర్స్ కానీ.. ఈ తేదీకి వీరమల్లు కూడా రాకపోవడంతో తేదీ వృధాగా పోయింది. ఆ తర్వాత ఇండియా పాకిస్థాన్ మధ్య పరిస్థితులు సరిగ్గా లేకపోవడంతో ఈ సినిమాను జూలై 04న తీసుకురాబోతున్నట్లు ప్రకటించారు. అయితే ఈ తేదీ కూడా క్యాన్సిల్ అవ్వడంతో తాజాగా మరో డేట్ ఆన్‌లైన్‌లో వైరల్‌గా మారింది. ఈ సినిమాను జూలై 25న ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నట్లు సమాచారం. అయితే కింగ్‌డమ్ వచ్చే కంటే ఒకరోజే ముందే వీరమల్లు రాబోతుంది. హరిహర వీరమల్లుని జూలై 24న విడుదల చేయడానికి ప్లాన్ చేస్తున్నట్లు సమాచారం. ఒకవేళ ఇదే నిజమైతే రెండు సినిమాలకు గట్టి పోటి ఉండబోతుందని సమాచారం. కింగ్‌డమ్ మూవీని సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చూన్ ఫోర్ సినిమాస్ బ్యానర్లపై సూర్యదేవర నాగ వంశీ, సాయి సౌజన్య నిర్మిస్తున్నారు. ఈ మూవీలో హీరోయిన్‌గా భాగ్యశ్రీ బోర్సే నటిస్తున్నది. సత్యదేవ్ కీలకపాత్రలో నటిస్తున్నాడు. అనిరుధ్ రవిచంద్ర మ్యూజిక్ అందిస్తున్నాడు. ఈ మూవీ షూటింగ్‌ను హైదరాబాద్, విశాఖపట్నం, కేరళ, శ్రీలంకలో చిత్రీకరించినట్లు సమాచారం.

# కీరవాణి నుంచి భీమ్స్ చేతికి విశ్వంభర?




తెలుగు ఫిల్మ్ ఇండస్ట్రీ నుంచి వస్తున్న మోస్ట్ అవైటెడ్ పాన్ ఇండియన్ మూవీలలో విశ్వంభర ఒకటి. అగ్ర కథానాయకుడు మెగాస్టార్ చిరంజీవి ప్రధాన పాత్రలో నటిస్తున్న ఈ చిత్రంలో త్రిష కథానాయికగా నటిస్తుండగా.. వశిష్ఠ దర్శకత్వం వహిస్తున్నాడు. ఇప్పటికే షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ చిత్రం ప్రస్తుతం వీఎఫ్ఎక్స్ పనుల్లో బిజీగా గడుపుతుంది. సినిమా టీజర్‌పై విపరీతంగా ట్రోల్స్ రావడంతో గ్రాఫిక్స్‌పై మరింత కష్టపడుతున్నారు మేకర్స్. అయితే ఈ సినిమాలో స్పెషల్ సాంగ్‌కి సంబంధించి ఒక వార్త సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఈ సినిమాకు సంబంధించి షూటింగ్ పరంగా ప్రస్తుతం స్పెషల్ సాంగ్ ఒక్కటే బ్యాలన్స్ ఉందని సమాచారం. అయితే ఈ సాంగ్ ఇంకా ఒకే కాలేదని.. కీరవాణి సంగీతం అందించిన సాంగ్ చిరుకి నచ్చలేదని.. అందుకే.. కొత్త సంగీత దర్శకుడు భీమ్స్‌తో చిత్రయూనిట్ సంప్రదింపులు జరుపుతున్నట్లు సమాచారం. దీనికి సంబంధించి చిత్రబృందం అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. మరోవైపు అనిల్ రావిపూడి దర్శకత్వంలో చిరు ఒక సినిమా చేస్తున్నాడు. కామెడీ ఎంటర్‌టైనర్‌గా ఈ చిత్రం తెరకెక్కుతుంది. సోషియో ఫాంటసీ చిత్రంగా తెరకెక్కుతున్న ఈ సినిమాను యూవీ క్రియేషన్స్ బ్యానర్‌పై వంశీ, ప్రమోద్ విక్రమ్ తెరకెక్కిస్తున్నారు.



# వెండిమబ్బులలో అందాల జాబిలమ్మ

తెలుగు సినీరంగంలో హిట్స్ అందుకున్నప్పటికీ అవకాశాలు అందుకోని హీరోయిన్ ప్రగ్యా జైస్వాల్. ఈ అమ్మడు నటించిన సినిమాలు బాక్సాఫీస్ వద్ద సూపర్ హిట్ అయ్యాయి. కానీ ఇప్పటికీ ఈ బ్యూటీకి సరైన ఆఫర్స్ రాలేదు. ప్రస్తుతం ఈ ముద్దుగుమ్మ సోషల్ మీడియాలో చాలా యాక్టివ్ గా ఉంటూ నిత్యం ఏదోక పోస్ట్ చేస్తూ సందడి చేస్తుంది. తెలుగులో తొలి చిత్రంతోనే నటిగా ప్రశంసలు అందుకుంది ప్రగ్యా జైస్వాల్. అందం, అద్భుతమైన నటనతో ప్రేక్షకులను కట్టిపడేసిన ప్రగ్యా.. ఇప్పటివరకు సరైన బ్రేక్ అందుకోలేదు. అంతేకాదు.. స్టార్ హీరోల సరసన నటించినప్పటికీ ఈ బ్యూటీకి అంతగా క్రేజ్ రాలేదు. తెలుగులో పలు చిత్రాల్లో నటించి మెప్పించింది. టాలీవుడ్ ఇండస్ట్రీలో యంగ్ హీరోలతోపాటు పలువురు స్టార్స్ సరసన నటించిన ప్రగ్యా.. ఇప్పుడు ఇండస్ట్రీలో సైలెంట్ అయ్యింది. తాజాగా ఆమె ఉత్తమ నటిగా గద్దర్ అవార్డ్ అందుకుంది. వరుణ్ తేజ్ హీరోగా వచ్చిన కంచె సినిమాతో తెలుగు తెరకు పరిచయమైంది. ఈ సినిమాలో అద్భుతమైన నటనతో కట్టిపడేసింది. కంచె సినిమాలో తన నటనకుగానూ ఉత్తమ నటిగా గద్దర్ అవార్డ్ అందుకుంది. అలాగే బాలకృష్ణ నటించిన అఖండ సినిమాతో బ్లాక్ బస్టర్ హిట్ అందుకుంది. ఈ మూవీతో తన నటనకు ప్రశంసలు అందుకుంది. ఈ సినిమా తర్వాత వరుసగా అవకాశాలు వస్తాయి అనుకున్నారు. కానీ ఆ అదృష్టం ఆమెకు కలిసిరాలేదు. ఈ సినిమా తర్వాత ప్రగ్యాకు అంతగా ఆఫర్స్ అంతగా రాలేదు. ప్రస్తుతం బాలయ్య నటిస్తోన్న అఖండ సీక్వెల్ అఖండ 2లో నటిస్తుంది. అలాగే సోషల్ మీడియాలో చాలా యాక్టివ్ గా ఉంటుంది. తాజాగా ఆమె సిల్వర్ చీరలో అందమైన జాబిలమ్మగా మెరిసిపోతుంది. వెండిమబ్బులలో మెరిసిన వెన్నెలమ్మగా కనిపిస్తుంది. ప్రగ్యా జైస్వాల్.. మధ్యప్రదేశ్ లోని జబల్ పూర్ లో జన్మించింది. పూణేలోని సింబయాసిస్ లా స్కూల్లో చదివింది. సింబయాసిస్ యూనివర్సిటీలో చదువుతున్న రోజుల్లోనే అందాల పోటీలలో పాల్గొంది. మోడలింగ్ రంగంలోకి అడుగుపెట్టిన ప్రగ్యా జైస్వాల్ ఫెమినా మిస్ ఇండియ 2008లో పోటీల్లో పాల్గొని మిస్ ఫ్రెష్ ఫేస్ టైటిల్ గెలుచుకుంది.

Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-5-565, Bhagya Lakshmi Towers, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.G.
Owned by Makam Gangadhar and Printed at Ratna Graphics, H.No. 2-3-703/7, Thirumala Nagar Colony, Opp: Amberpet Police Line, Hyderabad - 500 013T.G.
H.No. 11-5-565, Bhagya Lakshmi Towers, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.G. Editor & Managing Director: Makam Gangadhar +919393446188, RNI No. TGTEL/2025/A0121.